# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 23-11-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 86 పేజీలు:6 వెల: రూ.1/-


## భవనంపై కుప్పకూలిన విమానం.. ఎనిమిది మంది మృతి..!

న్యూఢిల్లీ, నవంబర్ 22:కొలంబియా దేశంలోని నివాస ముదాయంలో ఓ విమానం కుప్పకూలింది. కొలంబియాలోని రెండో అతిపెద్ద నగరం మెడెలిన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే?

ఒలాయా హెర్రెరా విమానాశ్రయం నుంచి ఆరుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బందితో బయలుదేరిన విమానం.. ఇంజిన్ వైఫల్యంతో ఓ భవనంపై కుప్పకూలినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ప్రమాదంలో ఎనిమిది మంది అక్కడికక్కడే మృతి చెందినట్లు మెడెలిన్ మేయర్ డేనియల్ క్వింటెరో చెప్పారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## తాటాకు చప్పుళ్లకు భయపడబోము: మంత్రి తలసాని



హైదరాబాద్ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తాటాకు చప్పుళ్లకు భయపడబోమని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఐటీ దాడులపై మంత్రి తలసాని స్పందించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు టార్గెట్ చేస్తున్నాయని, వాటిని ఎదుర్కొంటామన్నారు. ఈ దాడులను ముందే ఊహించామని, సీఎం కేసీఆర్ ముందే చెప్పారని గుర్తు చేశారు. ఈ రోజు వ్యవస్థలు మీచేతుల్లో ఉండొచ్చు.. రేపు మా చేతుల్లో ఉండవచ్చన్న ఆయన.. లక్ష్యం చేసుకొని దాడులు చేయడం సరికాదన్నారు. ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని, దేశ చరిత్రలో ఇలాంటి విధానాలను ఎప్పుడూ చూడలేదన్నారు. లక్ష్యంగా చేసుకున్న దాడులకు టీఆర్ఎస్ నాయకత్వం భయపడదని స్పష్టం చేశారు. జరుగుతున్న పరిణామాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్తామని, ప్రజలను చైతన్యం చేసి ఏంటనేది వ్యవస్థలకు చూపిస్తామన్నారు. అంత భయపడితే హైదరాబాద్‌లో ఎందుకుంటామన్న మంత్రి.. ఏం జరుగుతుందో భవిష్యత్‌లో చూస్తారన్నారు. ఈ నెల 27న టీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తామని, 15 నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు కుటుంబానికి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా : సీఎం కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 22భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బెండాలపాడు గ్రామ పరిధిలో గుత్తికోయల దాడిలో మృతి చెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మృతిపట్ల సీఎం కేసీఆర్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. శ్రీనివాసరావు మృతికి కారకులైన దోషులకు కఠినంగా శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ మహేందర్ రెడ్డిని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

ఎఫ్ఆర్‌వో శ్రీనివాస రావు కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియాను సీఎం ప్రకటించారు. దాడిలో మరణించిన శ్రీనివాసరావు డ్యూటీలో వుంటే ఏ విధంగానైతే నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందుతాయో అవే నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనాన్ని అందించాలని ఆదేశించారు. పదవీ విరమణ వయసు వరకు వారి కుటుంబ సభ్యులకు ఈ వేతనం అందచేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. కారుణ్య నియామకం కింద కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సూచించారు.

అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు..

ఎఫ్ఆర్‌వో పార్థివ దేహానికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సోమేశ్ కుమార్‌ను సీఎం ఆదేశించారు. అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.. శ్రీనివాన రావు అంత్యక్రియల్లో పాల్గొని సంబంధిత ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలని కేసీఆర్ ఆదేశించారు.





ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు సహించబోం

విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఏమాత్రం సహించబోమని సీఎం స్పష్టం చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి జంకు లేకుండా తమ విధిని నిర్వర్తించాలని,ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు.

## అమెజాన్ వెబ్ సర్వీసెస్ సెంటర్ ప్రారంభం

### -స్వాగతించిన మంత్రి కేటీఆర్




హైదరాబాద్ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రముఖ ఇంటర్నేషన్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ సెంటర్ హైదరాబాద్‌లో ఇవాళ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఏడబ్ల్యూఎస్ సెంటర్‌ను స్వాగతించారు. దేశంలోనే రెండో అతిపెద్ద అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రీజియన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ ఆసియా ఫసిఫిక్ రీజియన్ ప్రకటించింది.ఈ కొత్త సెంటర్ 2030 నాటికి సుమారు రూ. 36,300 కోట్ల పెట్టుబడుటు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో సంవత్సరానికి సగటును 48 వేల ఉద్యోగాల కల్పన జరిగే అవకాశం ఉంది.హైదరాబాద్‌లో ప్రారంభించిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ భవిష్యత్‌లో రూ. 36,300 కోట్ల పెట్టుబడులు పెడుతామని చెప్పిన ప్రకటనను స్వాగతిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సెంటర్ ఏర్పాటుతో దేశంలోనే ప్రగతిశీల డేటా సెంటర్ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు.

## హైదరాబాద్‌లో ఏడబ్ల్యూఎస్ సెంటర్ ప్రారంభం.. స్వాగతించిన కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 22ప్రముఖ ఇంటర్నేషన్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ సెంటర్ హైదరాబాద్‌లో ఇవాళ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఏడబ్ల్యూఎస్ సెంటర్‌ను స్వాగతించారు. దేశంలోనే రెండో అతిపెద్ద అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రీజియన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ ఆసియా ఫసిఫిక్ రీజియన్ ప్రకటించింది.

ఈ కొత్త సెంటర్ 2030 నాటికి సుమారు రూ. 36,300 కోట్ల పెట్టుబడుటు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో సంవత్సరానికి సగటును 48 వేల ఉద్యోగాల కల్పన జరిగే అవకాశం ఉంది.

హైదరాబాద్‌లో ప్రారంభించిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ భవిష్యత్‌లో రూ. 36,300 కోట్ల పెట్టుబడులు పెడుతామని చెప్పిన ప్రకటనను స్వాగతిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సెంటర్ ఏర్పాటుతో దేశంలోనే ప్రగతిశీల డేటా సెంటర్ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు.




## అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి : ఎమ్మెల్యే కోరుకంటి చందర్



కరీంనగర్, నవంబర్ 22: తెలంగాణలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం రామగుండం చైతన్యపురి కాలనీలో సింగరేణి కోల్ లారీ లోడింగ్, అన్‌లోడింగ్ ,లెవెలింగ్,తర్పాలీన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన వీటీసీ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. ఇంటి స్థలం ఉన్న వారికి ప్రభుత్వం రూ. మూడు లక్షలను విడతల వారీగా ఇంటి నిర్మాణానికి అందించనున్నదని తెలిపారు. కార్మికులకు బీమా వర్తించేవిధంగా కృషి చేస్తానని అన్నారు.

అనంతరం అంగన్‌వాడీ సెంటర్ ను ఎమ్మెల్యే సందర్శించి పిల్లలకు విద్య బోధన ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు నీలం పద్మ గణేశ్, బాలరాజకుమార్, పాముకుంట్ల భాస్కర్, యూనియన్ నాయకులు మధు, నర్సయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడున్నర కోట్లకు తగ్గిన పీఎం కిసాన్ లబ్ధిదారులు.. ఎమ్మెల్సీ పల్లా ధ్వజం

హైదరాబాద్, నవంబర్ 22 దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రైతు బంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. వ్యవసాయానికి రైతులను దూరం చేసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. పీఎం కిసాన్ లబ్ధిదారులను

కేంద్రం క్రమక్రమంగా తగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019, ఫిబ్రవరిలో ఈ పథకాన్ని అమలు చేసినప్పుడు లబ్ధిదారుల సంఖ్య పదకొండున్నర కోట్లుగా ఉండే. రాను రాను ఆ సంఖ్యను మూడున్నర కోట్లకు తగ్గించారు. లబ్ధిదారుల సంఖ్య తగ్గించి రైతుల ఉసురు తీసుకుంటున్నారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పీఎం కిసాన్ లబ్ధిదారులను ఛత్తీస్‌గఢ్‌లో 94 శాతం తగ్గించారు. అన్ని రాష్ట్రాల్లో దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ కరెంట్ మోటార్లకు మీటర్లు బిగించడంపై దేశ వ్యాప్తంగా పోరాటం మొదలైంది. యూపీలో ఎన్నికలప్పుడు ఒకటి చెప్పారు. ఇప్పుడు మరొకటి చేస్తున్నారు. అందుకే అక్కడి రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మహారాష్ట్రలో గత ఆరు నెలల్లో 1800 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మోదీకి లేఖలు రాసి మరీ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

### మరో పోరాటానికి సిద్ధమవుతున్న రైతులు

దేశ వ్యాప్తంగా రైతులు మరో పోరాటానికి సిద్ధం అవుతున్నారని ఎమ్మెల్సీ రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్రం రైతుల కోసం ఏమి చేయడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం అన్నీ చేస్తోందని పేర్కొన్నారు. రైతు బంధు పథకాన్ని అమలు చేయాలని చాలా రాష్ట్రాల రైతులు తమ ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో పది సీజన్లలో ఇప్పటి వరకు రూ. 57 వేల కోట్లకు పైగా రైతుబంధు కింద అందించామని చెప్పారు. ప్రారంభంలో 130 లక్షల ఎకరాలకు సాయం అందితే.. ఇప్పుడు 150 లక్షల ఎకరాలకు చేరిందని రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల విదేశీ విద్యకు ఓవర్సీస్ స్కాలర్ షిప్స్

హైదరాబాద్ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం అమలు చేస్తున్నది. తెలంగాణ ఏర్పడక ముందు ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే ఈ పథకం అమలయ్యేది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక బీసీ, ఈబీసీ, మైనారిటీలకు కూడా అమలు చేస్తున్నారు. అలాగే, ప్రభుత్వం అగ్రవర్ణ కులాలకు చెందిన పేద విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేసింది. గతంలో కేవలం పది లక్షల రూపాయల గరిష్ట పరిమితి ఉండేది. ఇప్పుడు ఈ పథకం కింద రూ. 20 లక్షల వరకు అందిస్తున్నారు. ఆదాయ పరిమితిని కూడా రూ.4 లక్షల 50 వేలకు పెంచారు. పది శాతం ఓవర్సీస్ స్కాలర్షిప్లు హ్యూమనిటీస్, ఎకనామిక్స్, అకౌంట్స్, ఆర్ట్స్ విద్యార్థులకు రిజర్వ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నాటి నుంచి 2022 వరకు నాటికి ఎనిమిదేండ్లలో మొత్తం 4,919 మంది విద్యార్థులు లబ్ధిపొందగా.. వీరి కోసం ప్రభుత్వం రూ.885.99 కోట్లు ఖర్చు చేసింది. లబ్ధి పొందిన విద్యార్థుల్లో ఎస్సీ క్యాటగిరిలో 935 మంది, ఎస్టీ 208 మంది, బీసీలు 1603, మైనార్టీ విద్యార్థులు 2173 మంది ఉన్నారు. ఈ ఉపకార వేతనంతో పేద విద్యార్థులు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, దక్షిణ కొరియా తదితర దేశాల్లోని ప్రఖ్యాత యూనివర్సిటీల్లో పోస్టు గ్రాడ్యుయేషన్, పీహెచ్ డీ చేస్తున్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఇలాంటి పథకమే ఉన్నా.. వంద మందిలోపే విద్యార్థులు ఎంపిక య్యారు. స్కాలర్షిప్ రూ.5 లక్షలు కూడా ఉండేది కాదు. ఇప్పుడు రూ.20 లక్షలు కేటాయిస్తున్నారు.

మైనారిటీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్:

ప్రతిభావంతులైన మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లతో 'ఓవర్సీస్ స్కాలర్ షిప్' పథకాన్ని 2015 మే 19న ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఎస్సీ విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమం అమలులో వుంది. అదే తరహాలో మైనారిటీలకు కూడా ఆర్థిక చేయూత అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యావంతులైన మైనారిటీలు మరింత ఉన్నత చదువుకోసం విదేశాలకు వెళ్లాలంటే, చాలామందికి ఆర్థిక స్థోమత వుండదు. అలాంటి వారికి ఈ పథకం ద్వారా ప్రభుత్వం సాయం అందిస్తున్నది. తొలుత ఒక్కొక్కరికి పది లక్షల స్కాలర్ షిప్ తోపాటు విమానయాన ఖర్చులు కూడా ఇచ్చేవారు. కానీ, ఈ మొత్తాన్ని ప్రభుత్వం రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచింది. ఆదాయ పరిమితిని కూడా 4.5 లక్షల రూపాయలకు పెంచారు. మైనారిటీల కోసం ప్రవేశపెట్టిన 'ఓవర్సీస్ స్కాలర్ షిప్ స్కీమ్ ద్వారా 2022 నాటికి 2173 మంది విద్యార్థులు లబ్ధిపొందారు. ప్రభుత్వం వీరికి రూ.395 కోట్లు అందజేసింది. ఈ పథకం ద్వారా విదేశీ వర్సిటీల్లో మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటున్నారు.

ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్

ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అంటే ఓవర్సీస్ స్కాలర్ షిప్ స్కీమ్ ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచింది. గతంలో ఒక్కో విద్యార్థికి రూ.10 లక్షలు మాత్రమే ఇచ్చేవారు. ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. 20 లక్షలు ఇస్తున్నది. అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద మహిళలకు ప్రాధాన్యం. ఇన్తా 35 శాతం రిజర్వేషన్లను అమలుచేస్తున్నారు. ఈ పథకం ప్రారంభమైన 2014 నుండి 2022 నాటికి 935 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.167.71 కోట్లు, 208 మంది ఎస్టీ విద్యార్థులకు రూ.34.50 కోట్లు ఆర్థిక సాయం అందించారు. వీరిలో ఎక్కువ మంది అమెరికాలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో విద్యను అభ్యసిస్తుండటం విశేషం. మరికొందరు కనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాల్లో చదువుకుంటున్నారు.

### మహాత్మా జ్యోతిబాపూలే బి.సి. విదేశీ విద్యానిధి:

బీసీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశపెడుతూ 2016 అక్టోబర్ 10న జి.ఓ.నెం.23 జారీ చేసింది. ఈ పథకం కింద ఒక్కో విద్యార్థికి గరిష్టంగా రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. 2022 నాటికి 1603 మంది బీసీ విద్యార్థులు లబ్ధిపొందారు. వీరికోసం రూ. 288.74 కోట్లు ఖర్చు చేశారు. ఎక్కువమంది ఆస్ట్రేలియా, కెనడాల్లోని వర్సిటీల్లో విద్యను అభ్యసిస్తున్నారు.

## సోలమన్ దీవుల్లో మధ్యాహ్నం భారీ భూకంపం

### -రిక్టర్ స్కేల్‌పై 7 తీవ్రతత ప్రకంపనలు

### -సునామీ హెచ్చరికలు జారీ చేసిన అధికారులు

న్యూ డిల్లీ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సోలమన్ దీవుల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7 తీవ్రతత ప్రకంపనలు వచ్చినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భారీ ప్రకంపనల నేపథ్యంలో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, నష్టానికి సంబంధించి ఎలాంటి నివేదికలు అందలేదని అధికారులు పేర్కొన్నారు. సోలమన్ ఐస్‌లాండ్ రాజధాని హోనియారాకు నైరుతి దిశలో 56 కిలోమీటర్ల దూరంలో భూమికి 13 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం గుర్తించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే పేర్కొంది. ప్రకంపనలు తీవ్రంగా ఉండడంతో అలలు ఎగిసిపడే అవకాశం ఉందని పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం తెలిపింది.అయితే సునామీ ముప్పు ఉండదని పేర్కొంది. సోలమన్ దీవుల్లో మూడు అడుగుల ఎత్తులో అలలు ఎగిసిపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. పాపువా న్యూ గినీ, వనౌటు తీరాల్లో అలలు ఎగిసిపడొచ్చని పేర్కొంది. సోలమన్ దీవులు పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ పరిధిలో ఉన్నాయి. ఇక్కడ అనేక అగ్నిపర్వతాల విస్ఫోటనాలు, భూకంపాలు తరుచూ వస్తుంటాయి. ఇదిలా ఉండగా.. సోమవారం ఇండోనేషియా జావా ద్వీపంలో రిక్టర్ స్కేల్‌పై 5.6 తీవ్రతతో భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. భారీ ప్రకంపనల ధాటికి భారీగా భవనాలు నేలకలగా.. మరికొన్ని పగులుబారాయి. భూకంపలతో ఇప్పటి వరకు 162 మంది ప్రాణాలు కోల్పోగా.. వందలాది మంది గాయాలకు గురయ్యారు.

## చీఫ్ విప్‌నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, నవంబర్ 22 తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ చీఫ్ విప్ నకు శాలువా కప్పి సన్మానించారు. జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కూడా వినయ్ భాస్కర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలం గుర్తూరు గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యుడు వి.సంపత్, 9వ వార్డు మెంబర్ వి. రమేశ్,10వ వార్డు మెంబర్ బి. రమేష్ మంత్రి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## వనపర్తిలో గణనీయంగా పెరిగిన భూగర్భజలాలు : మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 22: జిల్లాలో చెరువులను పటిష్టం చేయడం వల్ల రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా వనపర్తిలో భూగర్భజలాలు గణనీయంగా పెరిగాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని మోడల్ మార్కెట్ , రాజపేట సమీపంలో నూతన పార్క్ పనులను కలెక్టర్ యాస్మిన్ భాషాతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా వనపర్తి అభివృద్ధి చేపడుతున్నామని వెల్లడించారు. నాలుగు దశాబ్దాల రోడ్ల విస్తరణను ప్రజల సహకారంతో పూర్తిచేస్తున్నామని అన్నారు. వనపర్తి మార్కెట్ ను రూ.49 కోట్లతో నూతనంగా నిర్మించామని, రూ.4 కోట్లతో ఎకో పార్క్ ను అభివృద్ధి చేశామని , మరో రూ.2 కోట్లతో వే సైడ్ మార్కెట్ నిర్మిస్తున్నామని వివరించారు. నగరం నాలుగు దిక్కులా సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే ఈ అభివృద్ధి సాధ్యమయిందని అన్నారు.

## 24న వృద్ధులు, దివ్యాంగులకు శ్రీవారి దర్శన కోటా విడుదల

తిరుపతి, నవంబర్ 22:తిరుమలలోని శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులకు టీటీడీ శుభవార్త తెలిపింది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్న భక్తులకు వీలుగా డిసెంబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఈనెల 24 న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ విషయాన్ని గమనించి ఆన్‌లైన్‌లో ఉచిత దర్శన టోకెన్లు బుక్ చేసుకోవాలని టీటీడీ అధికారులు కోరారు.

ఖాళీ గోనె సంచులు, టిన్నుల టెండర్ కమ్ వేలం

టీటీడీ లో పోగయిన వినియోగించిన గోనె సంచులు , టిన్నులను డిసెంబరు 1, 2 తేదీల్లో టెండర్ కమ్ వేలం వేయనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. తిరుపతిలోని హరేకృష్ణ రోడ్డులో ఉన్న మార్కెటింగ్ విభాగం కార్యాలయంలో టెండర్ కమ్ వేలం జరుగనుందని, ఆసక్తి గలవారు రూ.590లు చెల్లించి టెండరు షెడ్యూల్ పొందవచ్చని సూచించారు.

చరిత్రలో నేటినిజం



కం॥ అమల భ్రమర గీతములను
శ్రుతి పక్వ భావాడ బాడి శోభిలగుగ్లైవె
చతుర తతూ సంధియులకు
కితకిత అడ- దలచుచుంటి -'గీతా దత్తున' ॥

(నవంబర్ 23 గీతాదత్ జయంతి..) -రాధశ్రీ

సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం




# కాలుష్యం కమ్మిన మహా నగరం ఢిల్లీ

ప్రస్తుతం ఢిల్లీ నగరంతో పాటు పరిసర ప్రాంతాలు గాలి కాలుష్య మేఘాలతో మరోసారి కమ్ముకున్నాయని, ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందని, ఇండ్లలో కూడా మాస్కులు ధరించాల్సిన అగత్యం ఏర్పడిందని, కేంద్రప్రభుత్వం సత్వరమే తగు కట్టడి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రిఫైనరీలు, పవర్ ప్లాంట్లతో పాటు ముఖ్యంగా పంజాబ్, హర్యానా రైతులు వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం, శిలాజ ఇంధన వాహనాలు లాంటి మానవ ప్రమేయ కారణాలతో విడుదలైన దుమ్ము, ధూళితో పాటు పియం-2.5 ఘన మరియు ద్రవ రేణువులు గాలి కాలుష్యాన్ని కలుగజేసి దేశ రాజధానిని మరోసారి అతి ప్రమాదంలోకి నెట్టింది.

నేటి ఢిల్లీ పరిస్థితులు:

ప్రస్తుతం ఢిల్లీ నగర గాలి కాలుష్యంలో ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ నోయిడాలో 529 పాయింట్లు, ఢిల్లీ యూనివర్సిటీ 475 పాయింట్లు, ఢిల్లీ వ్యాప్తంగా 431 పాయింట్లు దాటడంతో పాఠశాలలు మూసి వేయవలసిన ప్రమాదకర పరిస్థితులు వచ్చాయి. ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-50 మధ్య 'గుడ్', 51-100 మధ్య 'సాటిస్‌ఫాక్టరీ', 101-200 మధ్య 'మాడరేట్', 201-300 మధ్య ఉన్నపుడు 'పూర్', 301-400 మధ్య 'వెరీ పూర్', 401-500 తీవ్రమైన కాలుష్యంగా సూచిస్తారు. పియం10 కాలుష్యం 345, పియం2.5 కాలుష్యం 200 పాయింట్లకు పైగా పెరగడం పరిస్థితి తీవ్రతను వివరిస్తున్నది. పియం-2.5 కాలుషిత గాలిని పీల్చిన ప్రజలు రోజుకు 20 సిగరెట్లు తాగిన దానికి సమానమైన కాలుష్యానికి లోనవుతున్నారని, నేటి ఢిల్లీ నగరవాసుల జీవితాలు గాల్లో దీపాలు అవుతున్నాయని హెచ్చరిస్తున్నారు. దీనిని తట్టుకోవడానికి ప్రభుత్వ సంస్థలకు సెలవు ప్రకటించారు. పియం-2.5 గాలి కాలుష్యం వల్ల గుండె జబ్బులు, శ్వాసకోశ సంబంధ వ్యాధుల ప్రమాదం పెరిగిందని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలం గాలి కాలుష్య సమీప వాతావరణంలో జీవించిన వారిలో 15 శాతం మరణాలు అధికంగా జరిగాయని తేల్చారు.

కాలుష్య కోరల్లో ఢిల్లీ:

న్యూఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో పియం-2.5 కణాల కాలుష్యం ఘనపు మీటరుకు 400 వరకు ఉంటున్నదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధేశించిన సురక్షిత విలువ 25 కన్న 12 రెట్లు ఎక్కువగా ఉందని హెచ్చరిస్తున్నారు. దీనిని బట్టి 2 కోట్ల ఢిల్లీవాసులు ఎంత ప్రమాదకరమైన స్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీ మహానగరం నేడు గాలి కాలుష్య కోరల్లో చిక్కుకొని ఉంది. నేడు కరోనా కేసుల నుంచి ఉపశమనం పొందుతున్న వేళ భారత్‌లో నేడు ఉత్తర భారతంలో పియం-2.5 గాలి కాలుష్యం పంజాలో చిక్కిన కారణంగా భవిష్యత్తు భయానకంగా తోస్తున్నది. ఢిల్లీలో శీతాకాలం నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు గాలి కాలుష్యం అపరిమితంగా పెరగడం ప్రతి ఏట జరుగుతున్నది. గాలి కాలుష్యంతో శిశువుల్లో పలు ఊపిరితిత్తుల సమస్యలు, మెదడు ఎదుగుదలకు విఘాతం కలుగుతాయని అంచనా వేస్తున్నారు.

ఢిల్లీ కాలుష్యానికి కారణాలు:

ప్రపంచవ్యాప్తంగా గాలి కాలుష్యంతో దాదాపు 5 లక్షల నవజాత శిశువులు మరియు ఇండియాలో 1 లక్ష శిశువులు మరణించారని అంచనా వేశారు. నేడు ఢిల్లీలో ఈ దుస్థితికి కారణం 'నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ' పరిసర వ్యవసాయ క్షేత్రాల్లో రైతులు వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం, దీపావళి బాణాసంచాలు పేల్చడం, రోడ్డు సైడ్ దుమ్ము ధూళి, గృహ నిర్మాణ పరిశ్రమ, వాహన మరియు పారిశ్రామిక ఉద్గారాల వల్ల విష వాయువులతో కూడిన గాలి కాలుష్యం అని తెలుస్తున్నది. ఢిల్లీ నగరంలోని మురికివాడల ప్రజలకు గాలి కాలుష్య దుష్ప్రభావం ఎక్కువగా పడడం విచారకరం. ఈ ప్రమాదకర గాలి కాలుష్యంతో జనులు దగ్గడం, తుమ్మడం అధికమైన కారణంగా కరోనా వారస్ వ్యాప్తి వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. పియం-2.5 రేణువులు కలిగిన గాలిని పీల్చడం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతిని, ఏసీఈ-2 రెసెప్టార్లు అధికంగా ఉత్పత్తి అవుతూ, పలు అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయి. బిపి, మధుమేహం, కరోనరీ వ్యాధులు మరియు అస్తమాలతో బాధ పడుతున్న ప్రజలకు గాలి కాలుష్యంతో వ్యాధినిరోధకశక్తి తగ్గి పోయి అతి ప్రమాదకరంగా మారనుంది. పియం-2.5 కాలుష్యంతో పాటు గాలిలో నైట్రోజన్ ఆక్సైడ్‌లు మరియు ఓజోన్ పరిమితులు పెరిగిన కారణంగా కోవిడ్-19 కట్టడి కష్టం అవుతుందని హెచ్చరిస్తున్నారు.

కాలుష్యాన్ని కట్టడి చేసే మార్గాలు:

ఢిల్లీ కాలుష్యాన్ని నియంత్రించని యెడల ఈ శీతాకాలం ప్రజారోగ్యం గాలిలో దీపం కావడం ఖాయమని హెచ్చరిస్తున్నారు. ప్రపంచంలోనే అతి కాలుష్య 20 నగరాల్లో భారత్‌లోని ఢిల్లీతో పాటు దేశంలోని మరో 13 మహానగరాలు ఉండడంతో కోవిడ్-19 రోగులకు ప్రాణాపాయం ఉందని గమనించాలి. అధిక ఓజోన్ కాలుష్యంగల 10 ప్రపంచ దేశాల్లో ఇండియా కూడా ఉన్నది. ఢిల్లీలో గాలి కాలుష్యాన్ని అదుపు చేయని యెడల, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన దాని కన్న 20 రెట్లు అధిక గాలి కాలుష్యం పెరగవచ్చని భయపడుతున్నారు. గాలి కాలుష్యాన్ని తగ్గించుటకు రైతులను చైతన్య పరిచి, వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయడం తక్షణమే ఆపివేసి, పంట వ్యర్థాలను ప్రస్తుతం ఈజిప్ట్‌లో జరుగుతున్న సిఒపి-27 సదస్సులో కాలుష్య కట్టడికి ప్రపంచ దేశాలు అమలు పరచవలసిన కర్తవ్యం తక్షణమే ప్రారంభించాలి. పొగమంచు ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. వాహనాల రద్దీని కనిష్ట స్థాయికి తగ్గించాలి. ప్రమాదకరమైన కాలుష్యహేతు బాణాసంచాలు కాల్చడాన్ని నిషేధించాలి. ఢిల్లీతో పాటు భారత్‌లోకి అనేక నగరాలు కాలుష్య కోరల్లో చిక్కి సతమతం అవుతున్నాయి. దేశ ప్రజలు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచుకొని, కాలుష్య ప్రభావాన్ని తగ్గించే జాగ్రత్తలు తీసుకుంటూ, ఆరోగ్య భారతాన్ని నిర్మించుటలో భాగస్వాములు అవుతారని ఆశిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## కాశీ తమిళ సంగమంలో పాల్గొనేందుకు మంగళవారం కాశీ చేరుకున్న రెండవ తమిళ ప్రతినిధి బృందం



న్యూఢిల్లీ, నవంబర్ 22:నెలరోజుల పాటు సాగనున్న కాశీ తమిళ సంగమంలో పాల్గొనేందుకు తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, సాంస్కృతిక కళాకారులు, విద్యావేత్తలు, సాహితీకారులు, చరిత్రకారులు తదితరులతో కూడిన తమిళ ప్రతినిధి బృందం మంగళవారంనాడు ఉదయం పవిత్ర నగరమైన కాశీని చేరుకుంది. వారికి వారణాసి కంటోన్మెంట్ రైల్వే స్టేషన్‌లో ఘన స్వాగతం లభించింది. కాశీలో వేడుకలలో పాల్గొన్న అనంతరం వారు ప్రయాగరాజ్, అయోధ్యలను కూడా సందర్శించనున్నారు.

తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుంచి ఇటువంటి బృందాలతో కూడిన డెలిగేట్లు నెలరోజులపాటు జరుగనున్న కాశీ తమిళ సంగమంలో పాల్గొనేందుకు భిన్న జట్లలో కాశీ చేరుకోనున్నారు. కేవలం వారణాసినే కాకుండా వారు కూడా ప్రయాగ, అయోధ్యలను సందర్శిస్తారు. రెండు ప్రాంతాల సంప్రదాయాల జ్ఞానాన్ని, సంస్కృతికిని ఒక చోటకి చేర్చడంతో పాటుగా, సామాన్య వారసత్వంపై అవగాహను నిర్మించడం, ఈ రెండు ప్రాంతాలకు చెందిన ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం ఈ ప్రజల మార్పిడి కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రాచీన కాశీ నగర చారిత్రిక ప్రాముఖ్యతను తమిళనాడు నుంచి వచ్చిన డెలిగేషన్ అర్థం చేసుకోగలుగుతుంది. నెల రోజుల పాటు సాగనున్న ఈ కార్యక్రమంలో, తమిళనాడు నుంచి వచ్చిన వివిధ సాంస్కృతిక బృందాలు కాశీలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

కాశీ తమిళ సంగమం కార్యక్రమాన్ని 19 నవంబర్‌న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించడం గమనార్హం. తమిళనాడు నుంచి వచ్చిన డెలిగేషన్లు మాత్రమే కాకుండా, కాశీకి చెందిన స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ నెలరోజుల పాటు సాగే కార్యక్రమంలో గొప్ప ఉత్సాహంతో పాల్గొంటున్నారు.

## బిహార్‌లో ఆదాయ పన్ను విభాగం తనిఖీలు, స్వాధీనాలు

న్యూఢిల్లీ, నవంబర్ 22:17.11.2022న, బంగారం ఒ వజ్రాల ఆభరణాలు, స్థిరాస్తి వ్యాపారం చేసే సంస్థల్లో ఆదాయపు పన్ను విభాగం తనిఖీలు చేసింది. కీలక పత్రాలు, ఆస్తులు స్వాధీనం చేసుకుంది. పట్నా, భాగల్‌పూర్, దెహ్రీ-ఆన్-సోన్, లఖ్‌నవూ, ఢిల్లీలోని 30కి పైగా ప్రాంతాల్లో సోదాలు జరిగాయి.

ఆదాయ పన్ను ఎగవేతను నిర్ధరించే అనేక పత్రాలు, డిజిటల్ ఆధారాలను అధికారులు కనిపెట్టి, స్వాధీనం చేసుకున్నారు.

బంగారం ఒ వజ్రాల ఆభరణాల వ్యాపారం చేసే ఒక సంస్థలో స్వాధీనం చేసుకున్న సాక్ష్యాలను విశ్లేషించినప్పుడు, లెక్క చెప్పకుండా దాచిన డబ్బుతో నగదు రూపంలో నగల కొనుగోళ్లు, దుకాణాల పునరుద్ధరణ, స్థిరాస్తుల కోసం పెట్టుబడి పెట్టినట్లు వెల్లడైంది. ఖాతాదారుల నుంచి బయానాల రూపంలో డబ్బు తీసుకున్నట్లు లెక్కలు రాసి, రూ.12 కోట్లకు పైగా అక్రమ నగదును ఖాతా పుస్తకాల్లో చూపినట్లు గుర్తించారు. సోదాల సమయంలో ఆభరణాల నిల్వలను పరిశీలిస్తే, రూ.12 కోట్లకు పైగా విలువైన లెక్కల్లో చూపని ఆభరణాలు దొరికాయి.

భూమి కొనుగోలు, భవనాల నిర్మాణం, అపార్ట్‌మెంట్ల విక్రయాల్లో నల్లధన లావాదేవీలు జరిగినట్లు స్థిరాస్తి వ్యాపారం చేసే మరో సంస్థకు సంబంధించి తనిఖీల్లో తేలింది. దీనికి సంబంధించిన ఆధారాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రముఖ భూ క్రయవిక్రయాల మధ్యవర్తి కేసులో స్వాధీనం చేసుకున్న సాక్ష్యాలు కూడా పైన పేర్కొన్న అక్రమ నగదును ధృవీకరించాయి. ఇలా స్వాధీనం చేసుకున్న లెక్కల్లో చూపని నగదు రూ.80 కోట్లకు పైగానే ఉంది. ఈ గ్రూప్‌లోని కీలక వ్యక్తులు సంపాదించిన నల్లధనంతో పెద్ద మొత్తంలో భూములు, చాలా స్థిరాస్తులను కొన్నట్లు రూఢీ అయింది. ఈ సోదాల్లో, లెక్కల్లో చూపని రూ.5 కోట్లకు పైగా విలువైన నగదు, నగలను ఆదాయ పన్ను విభాగం స్వాధీనం చేసుకున్నారు. 14 బ్యాంకు లాకర్లను జప్తు చేశారు. ఇప్పటివరకు చేపట్టిన తనిఖీల్లో రూ.100 కోట్లకు పైగా నల్లధనం బయటపడింది.

## ప్రపంచవ్యాప్తంగా ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా అమ్మాయి హత్య

### -ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ ఆంటోనియో గుటెస్

న్యూ ఢిల్లీ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రపంచవ్యాప్తంగా ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా అమ్మాయి హత్యకు గురవుతోందని ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ ఆంటోనియో గుటెస్ అన్నారు. కుటుంబసభ్యుల చేతిలో లేదా భాగస్వామి చేతిలో మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. నవంబర్ 25వ తేదీని అంతర్జాతీయంగా మహిళలపై హింస నిరోధక దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గుటెస్ మాట్లాడుతూ.. ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా అమ్మాయి మీద చనిపోతోందని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఆడవాళ్ల మీద హింస అనేది ఎన్నో రోజులుగా కొనసాగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన అని ఆయన తెలిపారు. ఇంట్లోవాళ్లు లేదా సహజీవనంలో ఉన్నవాళ్లు మహిళలు, అమ్మాయిలను శారీరకంగా, మానసికంగా వేధించడానికి కరోనా ప్యాండెమిక్, ఆర్థిక సంక్షోభం వంటివి కూడా కారణమని గుటెస్ ప్రస్తావించారు. ఆన్‌లైన్‌లోనూ మహిళలపై ట్రోలింగ్, స్టాకింగ్ వంటివి పెరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

### - దమళ్ళ సత్యనారాయణ బిఎస్పి మాజీ జిల్లా అధ్యక్షుడు

ఖమ్మం, నవంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): బహుజన సమాజ్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దమళ్ళ సత్యనారాయణ మంగళవారం కారేపల్లి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పేరుపల్లిలోని నాయకులతో కలిసి మండలంలోని పలు సమస్యలపై స్పందించి ఎంతో కాలంగా పోడు భూముల సమస్యలను ఇంతవరకు పరిష్కరించక పోవడం చాలా బాధాకరమైన విషయమని పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన కారేపల్లి మండలంలో అనేక వెనకబడిన తరగతుల వారు నివసిస్తున్న మండలంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రానీ వారికీ సొంత జాగా ఉన్నవారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇస్తానన్న మూడు లక్షలు, పింఛన్లు కూడా రాక అనేకమంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బాధపడుతున్న పాలకవర్గాలకు మాత్రం ఏమాత్రం పట్టింపు లేకుండా మాయమాటలతో మభ్యపెడుతూ వారి పబ్బం గడుపుకుంటున్న వైనం మనకు కనిపిస్తుంది. ఈనెల 28వ తారీఖున మహాత్మ జ్యోతిరావు పూలే 28వ వర్ధంతిని మండల వ్యాప్తంగా నిర్వహించే విధముగా కార్యక్రమాన్ని రూపొందించాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నెహ్రూ నాయక్, బొమ్మన బోయిన రాము యాదవ్, పాల్గొన్నారు.




## దాదాపుగా 71,000 నియామక పత్రాలను కొత్తగా ఉద్యోగం లోకిచేర్చుకొన్న వారికి రోజ్ గార్ మేళా లో భాగం గా పంపిణీ చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 22:దాదాపు గా 71,000 నియామక లేఖల ను కొత్త గా ఉద్యోగం లోకి చేర్చుకొన్న వ్యక్తుల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా పంపిణీ చేశారు. ఉద్యోగ కల్పన కు అండగా నిలవడం లో ఒక ఉత్ప్రేరకం గా రోజ్ గార్ మేళా పని చేస్తుందన్న ఆశ తో పాటు యువతీయువకుల కు వారి యొక్క సశక్తీకరణ సాధన లోను, దేశాభివృద్ధి లో వారికి ప్రత్యక్ష ప్రాతినిధ్యాన్ని కల్పించడం లోను ఒక అవకాశాన్ని అందిస్తుందన్న ఆశ కూడా ఉంది. ఇంతకు ముందు అక్టోబరు లో, 75వేల నియామక పత్రాల ను సరికొత్త గా ఉద్యోగాల లోకి చేర్చుకొన్న వ్యక్తుల కు రోజ్ గార్ మేళా లో భాగం గా ప్రదానం చేయడమైంది.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, భారతదేశం లో 45 కు పైగా నగరాల లో 71 వేల మంది కి పైచిలుకు యువతీ యువకుల కు నియామక పత్రాల ను అందించడం జరుగుతోందని, దీని ద్వారా అనేక కుటుంబాల లో సంతోషం తాలూకు ఒక నవ యుగం ఆరంభం అవుతుందన్నారు. ధన్ తేరస్ రోజు న కేంద్ర ప్రభుత్వం 75 వేల నియామక పత్రాల ను యువత కు ఇచ్చిందని ఆయన గుర్తు కు తెచ్చారు. "ఈ నాటి రోజ్ గార్ మేళా దేశ యువత కు ఉపాధి అవకాశాల ను కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఉద్యమం తరహా లో పాటుపడుతోందనేందుకు ఒక రుజువు గా ఉంది", అని ప్రధాన మంత్రి అన్నారు.

రోజ్ గార్ మేళా ను ఒక నెల రోజుల కిందట ప్రారంభించడాన్ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, రాష్ట్రాలతో పాటు అనేక కేంద్ర పాలిత ప్రాంతాలు అప్పుడప్పుడు అటువంటి రోజ్ గార్ మేళా లను ఏర్పాటు చేస్తుంటాయి అని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్, జమ్ము ఒ కశ్మీర్ లతో పాటు లద్దాఖ్, అండమాన్ మరియు నికోబార్, లక్షద్వీప్, దమన్ మరియు దీవ్, దాద్ రా మరియు నగర్ హవేలీ, ఇంకా చండీగఢ్ లలో ఆయా ప్రభుత్వాలు వేల కొద్దీ యువతీయువకుల కు నియామక పత్రాల ను ఇవ్వడం పట్ల ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు. కొద్ది రోజుల లో గోవా మరియు త్రిపుర సైతం ఈ తరహా రోజ్ గార్ మేళా లను నిర్వహించనున్నాయని ఆయన చెప్పారు. ఈ గొప్ప కార్యాని కి ఖ్యాతి డబల్ ఇంజన్ ప్రభుత్వాని ది అని ప్రధాన మంత్రి చెప్తూ, భారతదేశం లో యువత కు సశక్తీకరణ ను ప్రదానం చేయడం కోసం అటువంటి ఉపాధి కల్పన మేళా లను తరచు గా నిర్వహించడం జరుగుతుంటుంది అంటూ హామీ ని ఇచ్చారు.

దేశాని కి అతి పెద్ద బలం యువతే అని ప్రధాన మంత్రి అన్నారు. వారి యొక్క ప్రతిభ ను మరియు వారి శక్తి ని దేశ నిర్మాణాని కి ఉపయోగించుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాముఖ్యాన్ని కట్టబెడుతోందని ఆయన అన్నారు. ప్రభుత్వోద్యోగం లో చేరిన వారికి ఆయన స్వాగతం పలుకుతూ అభినందన లు తెలిపారు. చాలా విశిష్టమైనటువంటి కాలం లో, అదే.. 'అమృత కాలం' లో.. వారు ఈ ముఖ్య బాధ్యత ను స్వీకరిస్తున్నారని ఆయన గుర్తు కు తెచ్చారు. అమృత కాలం లో ఒక అభివృద్ధి చెందిన దేశం గా నిలవాలన్న మన దేశ సంకల్పం నెరవేరడం లో వారి పాత్ర ఎంతైనా ఉంటుందని ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రతినిధులు గా వారు వారి యొక్క భూమిక ను మరియు కర్తవ్యాల ను సమగ్రం గా ఆకళింపు చేసుకొని వారి విధుల ను నిర్వర్తించడం కోసం అవసరపడే దక్షత ను సంపాదించుకోవడం పై తదేక శ్రద్ధ ను తీసుకోవాలని ఆయన సూచించారు.

'కర్మయోగి భారత్' టెక్నాలజీ ప్లాట్ ఫార్మ్ ను ఈ రోజు న ప్రారంభించుకోవడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ప్రభుత్వ అధికారుల కోసం ఎన్నో ఆన్ లైన్ కోర్సు లు లభిస్తున్నాయని వెల్లడించారు. 'కర్మయోగి ప్రారంభ్' పేరు తో ప్రభుత్వ ఉద్యోగుల కోసమని ఒక విశిష్ట పాఠ్య క్రమాన్ని తీసుకు రావడం జరిగిందని ఆయన స్పష్టంచేశారు. ఈ పాఠ్య క్రమాన్ని వీలైనంత గరిష్ఠ స్థాయి లో వినియోగించుకోండి అంటూ కొత్త గా నియామకం అయిన వారికి ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. దీని తాలూకు ప్రయోజనాల ను గురించి ప్రధాన మంత్రి ఉదాహరిస్తూ, ఈ కోర్సు వారి నైపుణ్యాభివృద్ధి కి ఒక గొప్ప సాధనం గా ఉంటుందని, రాబోయే రోజుల లో వారికి లబ్ధి ని చేకూర్చుతుందన్నారు.

మహమ్మారి కారణం గాను, యుద్ధం కారణం గాను ప్రపంచ స్థాయి లో యువత కు ఎదురైన సంకటాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఈ కష్ట కాలం లో సైతం ప్రపంచం నలుమూలల నిపుణులు భారతదేశం యొక్క వృద్ధి గతి పట్ల ఆశాభావం తో ఉన్నారని ఆయన అన్నారు. నిపుణులు చెప్తున్న దాని ప్రకారం భారతదేశం సేవ రంగం లో ఒక ప్రధాన శక్తి గా నిలిచింది, భారతదేశం త్వరలో ప్రపంచ తయారీ కేంద్రం గా కూడా కానుంది అని ప్రధాన మంత్రి అన్నారు. పిఎల్ఐ వంటి కార్యక్రమాలు దీనిలో ఒక పెద్ద పాత్ర ను పోషిస్తాయి; అయితే యువత మరియు చేయి తిరిగిన మానవ శక్తి .. ఇవే ప్రధానమైన పునాది గా ఉంటాయని ఆయన అన్నారు. పిఎల్ఐ పథకం 60 లక్షల కొలువులు అందివచ్చే అవకాశం ఉందని ప్రధాన మంత్రి తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, వోకల్ ఫార్ లోకల్, లోకల్ ను గ్లోబల్ స్థాయి కి తీసుకు పోవడం వంటి ఉద్యమాలు దేశం లో ఉపాధి కి మరియు స్వతంత్రోపాధి కి కొంగొత్త అవకాశాల ను అందిస్తున్నాయని కూడా ఆయన అన్నారు. "ఇటు ప్రభుత్వం లోను, అటు ప్రైవేటు రంగం లోను కొత్త కొలువుల కు అవకాశం నిరంతరాయం గా వృద్ధి చెందుతోంది. పైపెచ్చు, ఈ అవకాశాలు యువతీ యువకుల కు వారి యొక్క సొంత గ్రామాల లో, సొంత నగరాలలో అందివస్తున్నాయి అనేది గొప్ప విషయం. ఇది యువత ప్రవాసం పోయే నిర్బంధ స్థితి ని తగ్గించింది. మరి వారు వారి యొక్క ప్రాంతం లోనే అభివృద్ధి లో వారిదైనటువంటి పాత్ర ను పోషించగలుగుతున్నారు అని ఆయన అన్నారు.

స్టార్ట్-అప్ మొదలుకొని స్వతంత్రోపాధి వరకు, అంతరిక్షం మొదలుకొని డ్రోన్ వరకు అనేక రంగాల లో తీసుకొంటున్న చర్య ల కారణం గా కొత్త కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి అని ప్రధాన మంత్రి వివరించారు. 80 వేల స్టార్ట్-అప్స్ యువతీ యువకుల కు వారి ప్రతిభ ను చాటిచెప్పుకొనేటటువంటి అవకాశాన్ని ఇస్తున్నాయి అని ఆయన అన్నారు. మందుల సరఫరా కు, కీటకనాశినుల ను వెదజల్లడానికి, ఇంకా స్వామిత్వ పథకం లో మేపింగు కు, అలాగే రక్షణ రంగం లో సైతం డ్రోన్స్ ను విరివి గా వాడడం జరుగుతోంది. ఈ ప్రక్రియ యువత కు కొత్త నౌకరీల ను కల్పిస్తోందని ఆయన అన్నారు. భారతదేశం లో కొద్ది రోజుల కిందట ప్రైవేటు రంగం ద్వారా తొలి అంతరిక్ష రాకెటు ను ప్రయోగించడాన్ని గురించి ప్రధాన మంత్రి గుర్తు కు తెస్తూ, అంతరిక్ష రంగాన్ని తెరవాలన్న నిర్ణయం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ఇది భారతదేశం లో యువతీయువకుల కు ఉపాధి అవకాశాల ను తెచ్చిపెడుతోందని ఆయన అన్నారు. 35 కోట్ల పైచిలుకు 'ముద్ర' రుణాల ను మంజూరు చేయడమైంది అని కూడా ఆయన ఒక ఉదాహరణ గా ప్రస్తావించారు. పరిశోధన కు మరియు నూతన ఆవిష్కరణల కు ప్రోత్సాహాన్ని ఇస్తున్న కారణం గా దేశం లో ఉపాధి అవకాశాల లో వృద్ధి చోటుచేసుకొందని ప్రధాన మంత్రి అన్నారు.

ఉద్యోగం లో ఇటీవలే చేర్చుకొన్న వ్యక్తులు వారికి అందజేసిన అవకాశాల ను సాధ్యమైనంత వరకు అధికం గా వినియోగించుకోవాలి అంటూ ప్రధాన మంత్రి సూచించారు. ఈ నియామక లేఖ లు ఒక ప్రవేశ స్థానం గా మాత్రమే చూడాలి. అవి వారి యొక్క వృద్ధి కి నాంది ని పలుకుతాయి అని ఆయన అన్నారు. అనుభవాన్ని సంపాదించుకొని, సీనియర్స్ నుండి నేర్చుకోవడం ద్వారా అభ్యర్థులు రాణించాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. నేర్చుకోవడం తాలూకు స్వీయ అనుభవాన్ని వెల్లడిస్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. ఒక వ్యక్తి తన లోపలి విద్యార్థి ని అణచివేయకూడదని ఆయన చెప్పారు. ఏదైనా కొత్తదాని ని నేర్చుకొనేందుకు లభించినటువంటి అవకాశాన్ని ఎన్నటికీ వదలి వేయవద్దని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఆన్ లైన్ మాధ్యం ద్వారా శిక్షణ ను పొందేటప్పుడు ఎదురైన అనుభవాల ను ఇతరుల దృష్టి కి తీసుకు రండి. కర్మయోగి భారత్ ప్లాట్ ఫార్మ్ ను మెరుగు పరచడం కోసం ఫలప్రదం కాగల ప్రతిస్పందనల ను అందించండి అని ఉద్యోగాల లో చేరుతున్న వారి కి ప్రధాన మంత్రి సూచించారు. "మనం ఇప్పటికే భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందినటువంటి దేశంగా తీర్చిదిద్దే బాట లో సాగుతున్నాం. ఈ యొక్క దృష్టికోణం తో మరింతగా ముందంజల ను వేసేందుకు మనం సంకల్పం చెప్పుకొందాం" అని ప్రధాన మంత్రి అన్నారు.

ఉపాధికల్పన కు అత్యంత అధిక ప్రాధాన్యాన్నికట్టబెట్టాలన్న ప్రధాన మంత్రి నిబద్ధత ను నెరవేర్చే దిశ లో రోజ్ గార్ మేళా ఒకముందడుగు గా ఉంది. రోజ్ గార్ మేళా ఉపాధికల్పన ను పెంపొందింప చేయడం లో ఒక ఉత్ప్రేరకం గా పని చేయగలదన్న, యువతీ యువకుల కు వారి సశక్తీకరణ తో పాటు దేశాభివృద్ధి లోవారు పాలుపంచుకోవడానికి కూడాను సార్థక అవకాశాల ను కల్పిస్తుందన్న ఆశాభావం వ్యక్తం అవుతున్నది. ఇంతకు మునుపు అక్టోబరు లో జరిగిన రోజ్ గార్ మేళా లో, కొత్త గా ఉద్యోగాల లోకి చేర్చుకొన్న 75 వేల మంది కి నియామక లేఖల ను అందజేయడమైంది.

## మంత్రి మల్లారెడ్డి ఇళ్ళపై భారీ స్థాయిలో ఐటీ సోదాలు

### - గులాబీ నేతల గుండెల్లో పరిగెత్తుతున్న రైళ్లు

హైదరాబాద్ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇటీవల గులాభి నేతల ఇళ్ళల్లో ఐటీ సోదాలు జరుగుతుండటం తో గులాబీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఈ మధ్యనే పార్టీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ,టీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తమను లక్ష్యంగా చేసుకొని ఐటీ.. ఈడీలు తనిఖీలు చేసే అవకాశం ఉందని.. భారీ ఎత్తున ఇబ్బందులకు గురి చేసే వీలుందన్న మాట చెప్పటం తెలిసిందే.దీనికి తగ్గట్లే కొద్ది రోజులుగా తెలంగాణ అధికారపక్షానికి చెందిన నేతలు.. వారి సన్నిహితులకు సంబంధించిన వ్యాపారాలు.. వ్యవహారాలకు సంబంధించి సోదాలు సాగుతున్నాయి. తాజాగా మంత్రి మల్లారెడ్డి వంతు వచ్చినట్లుగా చెప్పాలి.మంగళవారం తెల్లవారుజాము నుంచి మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యుల ఇళ్లు.. ఆఫీసుల్లో ఐటీ సోదాలు భారీగా సాగుతున్నాయి. కొంపల్లిలోని పాం మెడోస్ విల్లాలోనూ సోదాలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. మల్లారెడ్డి నివాసంతో పాటు.. ఆయన కార్యాలయం.. ఆయన కుమారుడు.. అల్లుడు ఆఫీసుల్లో భారీ ఎత్తున తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఇటీవల కాలంలో పలువురు ప్రముఖుల ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తున్నా.. అవేమీ కూడా ఇప్పుడు జరుగుతున్నంత భారీగా మాత్రం లేదంటున్నారు. ఏకంగా 50 టీంలు మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యుల ఇళ్లల్లోనూ.. వారి ఆఫీసుల్లోనూ పెద్ద ఎత్తున సోదాలు నిర్వహిస్తున్న తీరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ లెక్కన మిగిలిన ముఖ్యనేతల ఇళ్లు.. కార్యాలయాల్లో ఐటీ సోదాలకు అవకాశాలు ఎక్కువన్న మాట వినిపిస్తోంది. తాజా ఐటీ సోదాలు జరుగుతున్న తీరు గులాబీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నాయని చెబుతున్నారు.




కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థ, కడప
42-169, యన్.జి.ఓ. కాలనీ, వై.యస్.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 9177013845, 9849351604, 08562-253734

అలపర్తి పిచ్చయ్య చౌదరి
వ్యవస్థాపక అధ్యక్షులు

పత్రికా ప్రకటన

డాక్టర్ కవిత స్మారక జాతీయ సాహిత్య పురస్కారాలు

2022-23 సంవత్సరానికి కవిత విద్యాసాంస్కృతిక సేవాసంస్థ జాతీయ సాహిత్య పురస్కారాలకు ప్రకటిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అలపర్తి పిచ్చయ్యచౌదరి, కోశాధికారి శ్రీమతి బోయపాటి దుర్గాకుమారిగార్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సంవత్సరానికి - కందుకూరి నవలా పురస్కారం - ఎమ్.ఆర్. అరుణకుమారి (చిత్తూరు) 'కన్నీటి చేవ్రాలు'; గురజాడ కథాపురస్కారం - భండారు విజయ (హైదరాబాద్) 'గణిక' ; శ్రీశ్రీ కవితాపురస్కారం - పద్మావతి రాంభక్త (విశాఖపట్నం) కొత్తవేకువ ; జానమద్ది సాహిత్య పురస్కారం - ఆచార్య కిన్నెర శ్రీదేవి (కుప్పం) 'కథ'-విమర్శ; డా॥ రావూరి భరద్వాజ బాల సాహిత్య పురస్కారం- సమ్మెట ఉమాదేవి (సికింద్రాబాద్)'మా పిల్లల ముచ్చట్లు' గార్లను ఎంపిక చేయడం జరిగింది.

పురస్కార గ్రహీతకు రూ.5000/- నగదు బహుమతి, శాలువా, సన్మానంతో పెద్దల సమక్షంలో సత్కరిస్తాము. ఎంపిక కాబడిన రచయిత్రులకు మొత్తము రూ.25,000/-లు నగదు బహుమతి అందజేయబడుతుంది.

2022 డిసెంబర్ 4వ తేది ఆదివారం ఉదయం 10 గం॥లకు విజయవాడ - గాంధి నగర్‌లోని యన్.జి.ఓ.హోమ్ భవనంలో ప్రముఖుల సమక్షంలో పురస్కార ప్రదానోత్సవం నిర్వహించబడుతుందని కవిత విద్యాసాంస్కృతిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తెలిపారు.


ఎమ్.ఆర్. అరుణకుమారి (చిత్తూరు) 'కన్నీటి చేవ్రాలు'
కందుకూరి నవలాపురస్కారం


భండారు విజయ (హైదరాబాద్) 'గణిక'
గురజాడ కథాపురస్కారం


కిన్నెర శ్రీదేవి (కుప్పం) 'కథ' - విమర్శ
జానమద్ది సాహిత్య పురస్కారం - విమర్శ


సమ్మెట ఉమాదేవి (సికింద్రాబాద్) 'మా పిల్లల ముచ్చట్లు'
డా॥ రావూరి భరద్వాజ బాల సాహిత్య పురస్కారం


పద్మావతి రాంభక్త (విశాఖపట్నం) 'కొత్తవేకువ'
శ్రీశ్రీ కవితా పురస్కారం

(అలపర్తి పిచ్చయ్యచౌదరి)
అధ్యక్షులు, కవిత విద్యాసాంస్కృతిక సేవా సంస్థ, కడప

# మహిళల భరోసా కోసం ఉమెన్స్ హెల్ప్ డెస్క్




ఖమ్మం, నవంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): మహిళకు భరోసా కల్పించేందుకు ఉమెన్స్ హెల్ప్ డెస్క్ మరింత దోహదపడుతుందని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ డా,,శభరిష్ తెలిపారు.

మహిళలు, చిన్నారులు తమ సమస్యలను మరింత స్వేచ్ఛగా పోలీస్ స్టేషన్లకు చేరుకోగలిగేలా చేయడంపై దృష్టి పెట్టిన పోలీస్ శాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, రిసెప్షనిస్టులకు ఉమెన్ హెల్ప్ డెస్క్ విధులపై రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ ప్రారంభించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ మాట్లాడుతూ... బాధిత మహిళలను గౌరవంగా సంబోధించే వాతావరణం కల్పిస్తూ.. తమ సమస్యను నిర్భయంగా చెప్పుకునేలా..

న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పోలీసులంటే అపోహలు పోగొట్టి ప్రతి పోలీస్ స్టేషన్‌లో మహిళ సిబ్బందితో కూడిన మహిళా హెల్ప్ డెస్క్‌ల ద్వారా బాధిత మహిళల పట్ల సున్నితంగా ఉండటానికి, స్నేహపూర్వకంగా ఎలా వ్యవహరించాలో సిబ్బందికి శిక్షణలో నిర్దేశించామని తెలిపారు. శిక్షణ తరగతులను సిరియస్ గా తీసుకొని విజయవంతం చేయాలని సూచించారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాఅండ్ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, అడిషనల్ ఎస్పీ ఉమెన్ సేఫ్టీ వింగ్ రామ్ కుమార్, సీసీఆర్బీ ఏసీపీ వెంకటస్వామి, సిఐ సాంబరాజు, సిఐ నరేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి మాడ్యుల్స్‌లో ఆయా అప్లికేషన్స్ ప్రాపర్‌గా అప్లోడ్ చేయాలి ....!

### -మీసేవ కేంద్రాల నిర్వాహకులకు సూచించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి .

సంగారెడ్డి, నవంబర్ 22 (నేటి నిజం ప్రతినిధి) మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ధరణి మాడ్యుల్స్ లో ఏ ఏ ఆప్షన్స్ ఉన్నవి, ఆయా ఆప్షన్స్ కు సంబంధించి దరఖాస్తుదారు దరఖాస్తు తో పాటు అప్లోడ్ చేయాల్సిన డాక్యుమెంట్స్,తదితర అంశాలపై వి ఎల్ ఈ లకు వర్క్ షాప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధరణి మాడ్యుల్స్ లోఉన్న ఆప్షన్స్, మ్యూటేశన్, సక్సేషన్ నాలా, మిస్సింగ్ సర్వే నంబర్, ల్యాండ్ నేచర్ కరక్షన్, అప్లికేషన్ ఫర్ పెండింగ్ నాలా, ప్రోహిబిటెడ్ ల్యాండ్, కోర్ట్ కేస్ ఇంటిమేషన్, తదితరాలలో అప్లోడ్ చేయాల్సిన డాక్యుమెంట్స్ పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు, చదువు రానివారు, తెలియని వారికి ధరణిలో ఏ విధంగా అప్లోడ్ చేసుకోవాలో తెలియక ఇబ్బందులు ఎదురవుతాయని వారికి మీసేవ ఆపరేటర్లు సహకరించి అన్ని వివరాలతో అవసరమైన డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాలని సూచించారు.డాటా ఎంట్రీ అప్రూవల్ ఆఫ్ అప్లికేషన్ కు మీసేవ విఎల్ఈ లే కీలకపాత్రదారులని అన్నారు. అప్లికేషన్స్ ప్రాపర్ గా అప్లోడ్ చేయాలని, సిస్టం చట్టాన్ని అర్థం చేసుకోవాలన్నారు. సక్సేషన్లో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా చేయాలన్నారు. తప్పు చేస్తే శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. మీసేవ ఆపరేటర్లకు ధరణి మాడ్యు ల్స్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. సేవలోపం లేకుండా పని చేయాలని కోరారు. జవాబుదారితనం ఉండాలని, ఎలాంటి జాప్యం లేకుండా క్వాలిటీ ఆఫ్ డిస్పోజల్ జరిగేలా సహకరించాలన్నారుఅనంతరం ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు.2010 నుండి 2016 మధ్య ఆధార్ పొందిన వారందరూఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కేంద్రంలో లేదా ఆన్లైన్ లో డాక్యుమెంట్ అప్డేట్ చేసుకోవచ్చన్నారు. రుజువులతో సహా మళ్లీ అప్డేట్ చేసుకోవాలని, అప్డేట్ కోసము ఒరిజినల్ చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువు మరియు అడ్రస్ అప్డేట్ డాక్యుమెంట్ల ప్రూఫ్ తీసుకెళ్లాలని, నమోదు ఫారం లో వివరాలు కచ్చితంగా పూరించాలని తెలిపారు.ఆధార్ అప్ డేట్ విషయమై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మీసేవ ఆపరేటర్లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు, అంబాదాస్, కలెక్టరేట్ ఏ ఓ, తహసిల్దారు, మీసేవ కేంద్రాల నిర్వహకులు (వి ఎల్ ఈలు) , మీసేవ జిల్లా కోఆర్డినేటర్ ప్రదీప్, ఎన్ఐసి ఈ.డి.ఎం. ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి కల్పనకు అత్యంత అధిక ప్రాధాన్యాన్ని కట్టబెట్టాలన్న ప్రధాన మంత్రి నిబద్ధతను నెరవేర్చే దిశలో భాగంగా దేశంలో 45 చోట్ల రోజ్ గార్ మేళాల నిర్వహణ



న్యూఢిల్లీ, నవంబర్ 22:ఉపాధి కల్పనకు అత్యంత అధిక ప్రాధాన్యాన్ని కట్టబెట్టాలన్న ప్రధాన మంత్రి నిబద్ధతను నెరవేర్చే దిశలో భాగంగా దేశంలో ఈ రోజు 45 చోట్ల రోజ్ గార్ మేళాలు జరిగాయి. కొత్త ఉద్యోగాలు పొందిన 71,000 మందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నియామక పత్రాలు.

న్యూఢిల్లీలోని వసంత్ కుంజ్‌లోని సీఆర్పీఎఫ్ శౌర్య ఆఫీసర్స్ ఇన్‌స్టిట్యూట్‌లోని జరిగిన రోజ్‌గార్ మేళాలో కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్‌పి సింగ్ బఘెల్పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రొఫెసర్ సింగ్ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రభుత్వం యువత సంక్షేమ కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

ఉద్యోగాలు పొందేందుకు సంస్థ నుంచి 224 మంది అర్హత సాధించారు. వీరికి ప్రొఫెసర్ సింగ్ నియామక పత్రాలు అందజేశారు.

ఉద్యోగాలు పొందిన వారిని అభినందించిన కేంద్ర మంత్రి దేశానికి సేవ చేయడానికి పొందిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఉన్నత పదవులు పొందడానికి కృషి చేయాలని అన్నారు. రక్షణ, ఆర్థిక, విద్య, ఆరోగ్యం, రైల్వే, గృహ, విద్యుత్, జలవనరులు మొదలైన రంగాలలో అభ్యర్థులు ఉద్యోగాలు పొందారు.

ప్రధానమంత్రి ప్రసంగం ముగిసిన తర్వాత కొంతమంది అభ్యర్థులకు మంత్రి స్వయంగా నియామక పత్రాలు అందించి వారితో మాట్లాడారు.

కొత్తగా నియమితులైన వారు ప్రభుత్వంలో చేరి దేశానికి సేవ చేస్తారు. వారు దేశ నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. భారతదేశం@47 నిర్మాణానికి సాక్షిగా ఉంటారు. వచ్చే ఏడాది కాలంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ప్రధానమంత్రి నిర్ణయించిన లక్ష్యం సాధించడానికి నిర్వహిస్తున్న రోజ్ గార్ కార్యక్రమాల్లో ఈ రోజు రోజ్ గార్ రెండవది (మొదటి రోజ్ గార్ 22 అక్టోబర్ 2022న 50 ప్రాంతాల్లో జరిగింది).

# ఏటా పెరుగుతున్న డివిడెండ్లు రాబడి తగ్గే పరిస్థితిని మార్చింది: తగ్గుతున్న రాబడులను సూత్రాన్ని ధిక్కరించింది: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్




న్యూఢిల్లీ, నవంబర్ 22:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి "సుస్థిరమైన" పాలన నమూనాను అందించారని, ఇది ప్రతి సంవత్సరం డివిడెండ్లు పెరుగుతున్న కొద్దీ రాబడుల తగ్గుదల సూత్రాన్ని ధిక్కరించిందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్) , పిఎంఒ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణు శక్తి , అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ఢిల్లీలో న్యూస్-ఎక్స్ టీవీ ఛానల్ 'క్యాపిటల్ డైలాగ్' కార్యక్రమంలో పాల్గొన్న జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా, ప్రతి కొత్త సవాలుతో మోడీ పాలనా నమూనా మరింత బలపడిందని అన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే భుజ్ లో సంభవించిన వినాశకరమైన భూకంపాన్ని అధిగమించి, కొత్తగా నిర్మించడం ఆయన మొదటి సవాలు అని, ప్రభుత్వాధినేతగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, 140 కోట్ల మంది జనాభా పై విరుచుకుపడిన కోవిడ్ మహమ్మారిన ఆయన ఎదుర్కొన్న తాజా సవాలు అని జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ప్రతీ సవాల్ ను కొత్త ఆలోచనలతో అధిగమించారని, కొత్త ఆలోచనలను ఎలా ఆవిష్కరించాలనే దాని గురించి చాలా గంటల ఆత్మపరిశీలన , ఆయనకు గల క్షేత్ర స్థాయి అనుభవం సవాళ్లను అవకాశంగా మార్చుకోవడానికి దోహద పడ్డాయని మంత్రి చెప్పారు.

2014 మేలో మోదీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆయన మొదటి మంత్రం "గరిష్ట పాలన, కనీస ప్రభుత్వం" అని, దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత, ఇది పథకాలు , ఆలోచనలను ఏకీకృతం చేయడం ద్వారా "మొత్తం ప్రభుత్వం" విధానం గా మారిందని అని జితేంద్ర సింగ్ అన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం, పౌర కేంద్రిత మోదీ పాలన నమూనాకు ఒక గీటు రాయి గా మారాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. కేంద్రంలో బాధ్యతలు స్వీకరించిన మూడు నెలల్లోనే స్వీయ ధ్రువీకరణను ప్రవేశపెట్టడం, గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన పత్రాలను పొందే విధానాన్ని తొలగించడం, తద్వారా 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 70% మంది ఉన్న భారత యువత లో విశ్వాసం ఉంచడం ప్రధాన మంత్రి తొలి నిర్ణయాలలో ఒకటి అని ఆయన అన్నారు.

అదేవిధంగా, 2015 ఆగస్టు 15 న ఎర్రకోట నుండి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఇంటర్వ్యూలను రద్దు చేయాలని నరేంద్ర మోడీ సూచించారని, దీనిని 1 జనవరి 2016 నుండి డిఒపిటి అమలు చేసిందని , ఇది అభ్యర్థులందరికీ సమాన ఆట మైదానానికి మార్గం సుగమం చేసిందని

శ్రీ జితేంద్ర సింగ్ తెలిపారు. ఈ ప్రభుత్వం 1500 కి పైగా కాలం చెల్లిన, పాలనకు ఆటంకంగా మారిన నిబంధనలను తొలగించింది, సంస్కరణలన్నీ పాలనా సంస్కరణలు మాత్రమే కాదని, అవి సమాజంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపే భారీ సాంఘిక సంస్కరణలు కూడానని మంత్రి అన్నారు.

2018 లో 30 సంవత్సరాల తరువాత మోదీ ప్రభుత్వం సవరించిన భారతదేశ అవినీతి నిరోధక చట్టం, 1988 గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావించారు, లంచం తీసుకోవడంతో పాటు లంచం ఇచ్చే చర్యను నేరపూరితం చేయడం , అదే సమయంలో వ్యక్తులు ,కార్పొరేట్ సంస్థలు ఇటువంటి చర్యలకు సమర్థవంతమైన నిరోధాన్ని అమలు చేయడం వంటి అనేక కొత్త నిబంధనలను ప్రవేశపెట్టారు. ఉచిత, అపరిమితమైన సమాచార ప్రాప్యత అవినీతికి విరుగుడు అని, ప్రజాసేవ అందించడంలో అవినీతిని నిర్మూలించడంలో సాంకేతిక పరిజ్ఞానం, ఇ-గవర్నెన్స్ ను ఉపయోగించడం శక్తివంతమైన సాధనాలుగా రుజువైందని ఆయన అన్నారు.

వితంతువులకు గురైన కుమార్తెలు, దివ్యాంగులకు కుటుంబ పెన్షన్ సదుపాయాన్ని సడలించడం, వృద్ధ పెన్షనర్ల ద్వారా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించడంలో సౌలభ్యం కోసం మొబైల్ యాప్ ద్వారా ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టడం, మరణించిన ప్రభుత్వ ఉద్యోగి/ పెన్షనర్ల దివ్యాంగ పిల్లలకు కుటుంబ పెన్షన్ పొడిగింపు లేదా కుటుంబం పెన్షన్ లో పెద్ద పెంపు వంటి చర్యలతో సహా గత ఎనిమిదేళ్లలో అనేక విప్లవాత్మక పెన్షన్ సంస్కరణలను ప్రవేశపెట్టినట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. మరణించిన ప్రభుత్వోద్యోగి/పెన్షనర్ ల దివ్యాంగ పిల్లలకు పెన్షన్ జీతభత్యాలు పెంపు పెన్షన్ సంస్కరణలు మాత్రమే కాదని, ఇవి విస్తృతమైన సామాజిక-ఆర్థిక ప్రభావాలను కలిగి ఉన్న సాంఘిక సంస్కరణలు అని మంత్రి పేర్కొన్నారు.

డిపార్ట్ మెంట్ ఆఫ్ స్పేస్ ను కూడా నిర్వహిస్తున్న డాక్టర్ జితేంద్ర సింగ్ కు విస్తృత శ్రేణి సమస్యలపై ప్రేక్షకుల నుండి అనేక ప్రశ్నలు వచ్చాయి. భారతదేశంలో అంతరిక్ష రంగం రహస్య ముసుగులో పనిచేస్తోందని, ఇక్కడ కూడా మోదీ రెండు సంవత్సరాల క్రితం ప్రైవేట్ భాగస్వామ్యం కోసం ఈ రంగాన్ని అన్ లాక్ చేశారని, ఫలితాలు చాలా స్పష్టంగా ఉన్నాయని, ఎందుకంటే అంతరిక్ష సంస్కరణలు స్టార్టప్ ల సృజనాత్మక సామర్థ్యాలను ఆవిష్కరించాయని, ఈ రోజు మనకు అంతరిక్ష శకలాల నిర్వహణ, నానో-శాటిలైట్, లాంచ్ వెహికల్, గ్రౌండ్ సిస్టమ్స్, రీసెర్చ్ మొదలైన అత్యాధునిక ప్రాంతాల్లో పనిచేస్తున్న 102 స్టార్టప్ లు ఉన్నాయని తెలిపారు. ఆర్ అండ్ డి, అకాడెమియా, పరిశ్రమలను సమాన వాటాతో విలీనం చేయడం ద్వారా, ఇస్రో నేతృత్వంలోని అంతరిక్ష విప్లవంతో పాటు ప్రైవేట్ రంగం, స్టార్టప్ లు కూడా సమాంతర స్థాయిలో ఉన్నాయని ఖచ్చితంగా చెప్పగలమని మంత్రి అన్నారు.

ఇస్రో తొలి ఛైర్మన్, భారత అంతరిక్ష కార్యక్రమం వ్యవస్థాపక పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ తన ప్రాచీన శాస్త్రీయ వ్యవస్థలో కూర్చొని చూసిన ప్రతిష్ఠాత్మక కల అద్భుతమైన మార్గాన్ని కవర్ చేసిందని, నానో శాటిలైట్లతో సహా సామర్థ్య నిర్మాణం , ఉపగ్రహ నిర్మాణంలో వర్ధమాన దేశాలకు సహాయం చేస్తున్నందున ప్రపంచం మొత్తం నేడు భారతదేశాన్ని స్ఫూర్తిదాయక ప్రదేశంగా చూస్తోందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎనిమిదేళ్ల ప్రభుత్వ పాలనలో, అన్వేషణ కోసం ఎదురుచూస్తున్న భారతదేశంలోని యువత ప్రతిభకు, వారి సామర్థ్యానికి పూర్తి స్థాయి ఆటను అందించడానికి కొత్త అవుట్‌లెట్‌లు లభించాయని మంత్రి అన్నారు.

భారతదేశం ఎల్లప్పుడూ భారీ టాలెంట్ పూల్ మరియు పెద్ద కలలు కనే అభిరుచిని కలిగి ఉందని, కానీ చివరకు మోదీ వారికి ఖచ్చితమైన అవుట్ లెట్ ఇచ్చారని ఆయన అన్నారు. భారతదేశం ఎల్లప్పుడూ అపారమైన టాలెంట్ పూల్ , పెద్ద కలలు కనే అభిరుచిని కలిగి ఉంటుందని, అయితే చివరకు వారికి సరైన ఔట్‌లెట్ ఇచ్చింది మోదీ అని ఆయన అన్నారు.

రైల్వేలు, హైవేలు, వ్యవసాయం, వాటర్ మ్యాపింగ్, స్మార్ట్ సిటీస్, టెలిమెడిసిన్, రోబోటిక్ సర్జరీ వంటి వివిధ రంగాలకు స్పేస్ టెక్నాలజీ అనువర్తనాలను ప్రస్తావిస్తూ, "ఇది సామాన్యులకు జీవన సౌలభ్యాన్ని' తీసుకువచ్చింది.

అణు వ్యవసాయం , పంట మెరుగుదల, మొక్క ,నేల ఆరోగ్యం కోసం అగ్రి-టెక్నాలజీస్ ,ఆహార సంరక్షణ కోసం రేడియేషన్ టెక్నాలజీలు, పంట పెరుగుదలను పెంపొందించడానికి రేడియేషన్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలు ,నీటి సంరక్షణ వంటి రంగాలలో అణు శక్తి యొక్క ఇలాంటి అనువర్తనాలు ఉపగ్రహ ప్రయోగం స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి యొక్క సాంప్రదాయ పాత్రల నుండి అంతరిక్ష మరియు అణు శక్తి రంగాల అభివృద్ధి తప్పనిసరికి సరైన ఉదాహరణలు అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.ఉపగ్రహ ప్రయోగం , క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి వంటి సాంప్రదాయ పాత్ర నుండి స్పేస్ , అటామిక్ ఎనర్జీ రంగాల అభివృద్ధి అజెండా కు అణు వ్యవసాయం , పంటల అభివృద్ధి, మొక్కలు , నేల ఆరోగ్యం కోసం వ్యవసాయ సాంకేతికతలు , ఆహార సంరక్షణ కోసం రేడియేషన్ సాంకేతికతలు, పంటల పెరుగుదల , నీటి సంరక్షణ కోసం రేడియేషన్ ఆధారిత సాంకేతికతలు వంటి రంగాలలో అణుశక్తి సంబంధిత ఇదే విధమైన అప్లికేషన్లు సరైన ఉదాహరణలు అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మర్రి శశిధర్ రెడ్డి రాజీనామా

## -టీఆర్ఎస్‌తో కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి రాజీనామా చేశారు. . ఇప్పటికే బీజేపీ పెద్దలను కలిసి కమలం పార్టీలో చేరికకు రంగం సిద్ధం చేసుకున్న సీనియర్ నేత తాజాగా అధికారికంగా పార్టీ వీడుతున్నట్టు ప్రకటించారు. టీఆర్ఎస్ తో కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ నేతలను కలిశారని ఇటీవలే కాంగ్రెస్ పార్టీ ఆయనను ఆరేళ్ల పాటు సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కొద్దిరోజులకే మర్రి పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించాడు.టీఆర్ఎస్ తో కాంగ్రెస్ పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుందని.. ఈ విషయం ప్రజల్లో బాగా పాతుకుపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ లో ఇప్పుడున్న పరిస్థితిని ఎప్పుడూ ఊహించలేదని మర్రి శశిధర్ రెడ్డి హాట్ కామెంట్ చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలోనూ పార్టీ విఫలమైందని ఆయన ఆక్షేపించారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్ అయినప్పటి నుంచి అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడుతూ వచ్చిందని.. అయినా ఆయన్ను ఆరేళ్ల పాటు కొనసాగించారని.. పార్టీ రాష్ట్ర ఇన్ చార్జీలుగా వ్యవహరించే అందరూ సమన్వయం చేయకుండా.. లోటు పాట్లు వెతకకుండా పీసీసీ చీఫ్ లకు ఏజెంట్లుగా మారారని ఆరోపించారు. కాంగ్రెస్ లో డబ్బు ఇచ్చే వాళ్ల మాటే చెల్లుతుందని మర్రి సంచలన ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతోందని.. అందుకే కఠినమైన నిర్ణయం తీసుకోకుండా ఉండలేకపోయానని శశిధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ బాగు కోసం రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.ఇక ఇటీవలే మర్రి శశిధర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించారు. కాంగ్రెస్ కు క్యాన్సర్ సోకిందని ఆయన వ్యాఖ్యానించడంతో పాటు నిన్న అమిత్ షాతో భేటీ కావడంతో పార్టీ వ్యతిరేక చర్యల్లో భాగంగా క్రమశిక్షణ కమిటీ ఆరేళ్ల పాటు మర్రిని సస్పెండ్ చేసింది.ఇక తాను బీజేపీలో చేరబోతున్నట్టు మర్రి ప్రకటించారు. చివరగా తానే కాదు.. తనతోపాటు మరికొందరు కూడా కాంగ్రెస్ ను వీడుతున్నట్టు ప్రకటించాడు మర్రి శశిధర్ రెడ్డి. అందరూ కలిసి అమిత్ షా లేదా.. జేపీ నడ్డా సమక్షంలో బీజేపీలో చేరనున్నారు.

# నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తం.

### -దుంపల జమున సమ్మయ్య ఉప్పరగూడెం సర్పంచ్




మహబూబాబాద్, నవంబర్ 22:(నేటినిజం ప్రతినిధి): నిరుపేదల పాలిట సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడుగా నిలిచారని ఉప్పరగూడెం సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య అన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన రాసాల సోమల్లుకు రూ.60,000,వేముల రంజిత్ కుమార్ కు రూ.20,000 సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను స్థానిక సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదరికంలో ఉండి,అనారోగ్యం బారిన పడిన క్రమంలో వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా మారిందని,కరోనా కారణంగా తీవ్ర ఆర్థికమాంద్యం ఏర్పడినప్పటికీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు వేయలేదని,రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఎవరైనా అనారోగ్యం బారిన పడిన నిరుపేద కుటుంబాలు ఉన్నట్లయితే సీఎం రిలీఫ్ ఫండ్స్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలం సోమయ్య,మాజీ సర్పంచ్ పాశం ఉప్పలయ్య,వార్డు సభ్యులు పాశం పరశురాములు,పెద్ది లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిస్థితిని సమూలంగా మార్చిన డీబీటీ పథకం 'పీఎం కిసాన్'

న్యూఢిల్లీ, నవంబర్ 22:సాగు భూమి కలిగిన రైతుల ఆర్థిక అవసరాలను తీర్చడానికి తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వ పథకం 'పీఎం కిసాన్ పథకం'. నేరుగా ప్రయోజనం బదిలీ (డీబీటీ) కింద, ఏటా రూ.6000 ఆర్థిక ప్రయోజనాన్ని రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాలకు కేంద్ర ప్రభుత్వం బదిలీ చేస్తోంది. ఆర్థిక స్థితి బాగున్న కొన్ని వర్గాలను ఈ పథకం నుంచి మినహాయించింది.

2019 ఫిబ్రవరి 24న గౌరవనీయ ప్రధాన మంత్రి ప్రారంభించిన ఈ ప్రతిష్ఠాత్మక పథకం, ప్రపంచంలోని అతి పెద్ద డీబీటీ పథకాల్లో ఒకటి. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కోట్లాది మంది రైతులకు ఈ పథకం నేరుగా చేరువైంది. లబ్ధిదారుల నమోదు, ధృవీకరణ ప్రక్రియల్లో పూర్తి పారదర్శకతను కొనసాగిస్తున్నారు. నగదు బదిలీ సమయంలో గౌరవనీయ ప్రధాన మంత్రి ఒక మీట నొక్కిన నిమిషాల్లోనే, ఆర్థిక ప్రయోజనాలను భారత ప్రభుత్వం రైతులకు బదిలీ చేస్తోంది.

మొట్టమొదటి విడతలో ఆర్థిక ప్రయోజనం పొందిన రైతుల సంఖ్య 3.16 కోట్లుగా ఉంటే, ఇప్పుడు ఏ విడతలో చూసినా 10 కోట్లు దాటింది. మూడేళ్లలోనే 3 రెట్లు పెరిగింది.

ఈ మూడేళ్ల వ్యవధిలో, అవసరంలో ఉన్న కోట్లాది రైతులకు రూ.2 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయం విజయవంతంగా అందింది. కొవిడ్ మహమ్మారి కారణంగా ఏర్పడిన లాక్‌డౌన్ ప్రారంభం నుంచి రూ.1.6 లక్షల కోట్లకు పైగా ప్రయోజనం బదిలీ అయింది.

పీఎం కిసాన్ పథకం ఎప్పటికప్పుడు విస్తరిస్తోంది. ఈ పథకం కోసం, స్వీయ ధృవీకరణ ద్వారా రైతులే తమ అర్హతను స్వయంగా నిర్ధరిస్తారు. రైతుల పేర్ల నమోదు, రాష్ట్రాల ద్వారా ధృవీకరణ వంటి గత విధానాలను పక్కనబెట్టి, అర్హత ధృవీకరణను క్రమంగా మెరుగుపరిచారు.

రైతు వివరాల ధృవీకరణలో ప్రవేశపెట్టిన మెరుగుదల వల్ల ఈ పథకం విజయవంతమైంది. ప్రాథమిక స్థాయి తనిఖీ కోసం ఇవ్వాల్సిన కొన్ని తప్పనిసరి వివరాలను ప్రారంభం నుంచి మార్చలేదు. అర్హతగల రైతుల సమాచారాన్ని రాష్ట్రాలు తనిఖీ చేసి ధృవీకరించిన తర్వాత, అది పీఎం కిసాన్ పోర్టల్‌కు చేరుతుంది. తిరిగి అదే సమాచారాన్ని.. ఆర్థిక వివరాల ధృవీకరణ కోసం పీఎఫ్ఎంఎస్‌కు; ఆధార్ నిర్ధరణ కోసం ఉడాయ్ సర్వర్‌కు; ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారా అన్ని విషయాలు తనిఖీ చేయడానికి ఆదాయపు పన్ను సర్వర్‌కు; బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానాన్ని ధృవీకరించడానికి ఎన్‌పీసీఐకి పంపుతారు. ఇప్పటికే ఉన్న, కొత్త లబ్ధిదారులను ఎప్పటికప్పుడు ధృవీకరించుకోవడానికి దీనివల్ల కేంద్ర ప్రభుత్వానికి వీలవుతుంది.భారతదేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు విధానంలో ప్రధాన మార్పుగా పీఎం కిసాన్ కనిపిస్తుంది. మంచి పరిపాలనకు, నేరుగా పౌరుల వద్దకు చేరుకునేలా డిజిటలీకరణ వినియోగానికి ఉన్న అత్యుత్తమ ఉదాహరణల్లో ఈ పథకం ఒకటి. పీఎం కిసాన్ పథకం అమలులో డిజిటల్ సాంకేతికతలను విస్తృతంగా వినియోగించుకుంటూ, వ్యవసాయాభివృద్ధి కోసం డిజిటల్ వ్యవస్థను నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

అర్హులైన రైతులందరికీ పీఎం కిసాన్ పథకం ఫలాలను అందించడానికి, ఇప్పటికే ఉన్న లబ్ధిదారులందరినీ పునఃధృవీకరించడానికి దీనివల్ల కేంద్ర ప్రభుత్వానికి అవకాశం కలుగుతుంది. ప్రస్తుత లబ్ధిదారుల భూమి వివరాలు రాష్ట్రాల భూ రికార్డుల ప్రకారం అనుసంధానం జరుగుతోంది. తద్వారా, భవిష్యత్తులో రాష్ట్రాల డిజిటల్ భూ రికార్డులతో కేంద్ర ప్రభుత్వ అనుసంధానం సజావుగా సాగుతుంది. ఈ పథకంలో మరింత పారదర్శకత కోసం రైతులకు ఈ-కేవైసీ, ఆధార్ ఆధారిత చెల్లింపులను (ఏపీబీ) కూడా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. మరణించిన, భూమిని విక్రయించిన, అనర్హులైన రైతులను ఈ పథకం నుంచి తొలగించడానికి కూడా ఇది సహాయపడుతుంది.

వ్యవసాయ పనుల్లో ఉత్పాదక పెట్టుబడిగా పీఎం కిసాన్ పథకం రైతులకు సహాయపడిందని అనేక అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది అంతకంతకు పెరిగి, మొత్తం వ్యవసాయ రంగంలో మెరుగుదలకు దోహదపడింది.ఉదాహరణకు, వ్యవసాయ పెట్టుబడుల విషయంలో రైతుల ఆర్థిక సమస్యలను పరిష్కరించడంలో ఈ పథకం గొప్పగా సహాయపడిందని ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌తో (ఐఎఫ్‌పీఆర్ఐ) కలిసి ఇక్రా నిర్వహించిన ఒక అధ్యయనంలో తేలింది. ఇంకా, చిన్న ు సన్నకారు రైతులకు వ్యవసాయ అవసరాల కోసం మాత్రమేగాక, రోజువారీ వ్యవహారాలు, విద్య, ఆరోగ్యం, ఇతర అనుకోని ఖర్చులకు కూడా సాయపడింది.ప్రతి నాలుగు నెలలకు ఒకసారి, దేశంలోని రైతులకు అవసరమైన సమయంలో నేరుగా వారిని చేరుకుని అవసరాలు తీర్చడంలో పీఎం కిసాన్ ఒక గొప్ప పథకం.

# అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతోన్న తెలంగాణ : మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్, నవంబర్ 22:అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ దూసుకుపోతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో గ్రామీణ పరిస్థితులు పూర్తిస్థాయిలో మార్చేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక అనేక మార్పులు జరిగాయని, అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు పంటలకు పుష్కలంగా నీరు అందుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత కరెంట్‌ను అందిస్తున్నారు. పండిన పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విరివిగా పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఒక్క తెలంగాణలో మాత్రమే అత్యధిక పెన్షన్లు ఇస్తున్నారని వివరించారు.

# గోవా షిప్ యార్డ్‌లో రెండు కోస్ట్‌గార్డ్ కాలుష్య నియంత్రణ నౌకల(పిసివి) నిర్మాణానికి కీల్ ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 22:ఎంఎస్‌ఎంఇలు సహా దేశీయ సంస్థల నుంచి పరికరాలను, వ్యవస్థలను కొనుగోలు/ సేకరణ చేయాలన్న మేకిన్ ఇండియా నిబద్ధతకు అనుగుణంగా గోవా షిప్‌యార్డులో రెండు కోస్ట్‌గార్డ్ కాలుష్య నియంత్రణ ఓడలను, జిఎస్‌ఎల్ యార్డ్ 1267డ 1268కి కీల్(ఓడ కింద దూలము)ని భారతీయ కోస్ట్ గార్డ్ వేసింది. కాలుష్యాన్ని నియంత్రించే రెండు ఓడలకు గోవా షిప్ యార్డ్ దేశీయంగా రూపకల్పన చసి అభివృద్ధి చేస్తోంది. వీటిని ఫిబ్రవరి 2025 నాటికి, ఆగస్టు 2025 నాటికి బట్వాడా చేయనుంది.

ఓడల నిర్మాణంలో కీల్‌ను ఏర్పాటు చేయడమన్నది ప్రధానమైన మైలురాయి కార్యకలాపం. ఇది లంగరు వేసే చోట నౌకల నిర్మాణ ప్రక్రియకు అధికారిక ప్రారంభానికి సంకేతం. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాలుష్య నియంత్రణ నౌకలు నూతన తరం ప్రత్యేక పాత్ర పోషించే నౌకలని ఇండియన్ కోస్ట్ గార్డ్ శ్రీ విఎస్ పథానియా తెలిపారు. వీటిని, భారతీయ కోస్ట్‌గార్డ్ బహుముఖీయ పాత్రలను పోషించగల సామర్ధ్యంతో, ప్రధానంగా తీరప్రాంతం నుంచి సముద్రంలోకి విస్తరించిన సముద్ర కాలుష్యాన్ని నిరోధించేందుకు వీలుగా అభివృద్ధి చెందిన, అత్యంత ఆధునిక పరికరాలను కలిగి ఉండేలా నిర్మిస్తున్నారని వివరించారు.

ఈ పిసివిలు అత్యాధునిక సాంకేతికత, అభివృద్ధి చెందిన, అత్యంత సున్నితమైన కాలుష్య నియంత్రణ పరికరాలు, నావిగేషన్ (సముద్రయాన నిర్వహణ), కమ్యూనికేషన్ పరికరాలు, సెన్సార్, ఇతర యంత్రాలను కలిగి ఉంటాయి.

ఓడలు కాలుష్య కారకాల నియంత్రణ, పునరుద్ధరణ, వేరు చేయడం, విసర్జించడం కోసం అంకితమైన చమురుతెట్టు ప్రతిస్పందన కార్యకలాపాలను నిర్వహించగల సామర్ధ్యాన్ని కలిగి ఉంటాయి. నౌక ప్రయాణిస్తున్నప్పుడు చమురు చందకుండా అరికట్టేందుకు వీలుగా రెండు ఫ్లష్ చేసే సామర్ధ్యం కలిగిన రెండు వ్యాపకం (స్వీపింగ్) బాహువులు ఇరువైపులా సహా సరికొత్త కాలుష్య నియంత్రణ పరికరాలను అమర్చనున్నారు.

సంక్లిష్టమైన చిందిన చమురు నమూనా వ్యాప్తిని అంచనా వేసేందుకు ఒక అధునాతన సాఫ్ట్‌వేర్ సాయపడనుంది. దీనితో పాటుగా క్రియాశీలమైన పొజిషనింగ్ వ్యవస్థ, నిర్బంధిత ప్రాంతాలలో ఖచ్చితత్వంతో నౌకను ప్రయాణించేందుకు తోడ్పడుతుంది. గంటలకు 300 టన్నుల చొప్పున తేలికైన నుంచి అత్యంత జిగట చమురును సేకరించేలా ఈ నౌకను రూపొందించారు. ఈ నౌకలను అగ్నిమాపక, సాల్వేజ్ (నౌక ఉద్ధరణ) వ్యవస్థలతో కూడి ఉంటాయి.

# ఇఫ్ఫి-53లో తొలిసారిగా ఏర్పాటు చేసిన చలనచిత్ర సాంకేతికత ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్




న్యూఢిల్లీ, నవంబర్ 22:గోవాలో జరిగిన ఇఫ్ఫి 2022లో చలనచిత్ర కళ/సినిమా, నిర్మాణ సౌందర్యానికి సంబంధించిన సాంకేతికత, వివిధ అంశాలను ప్రదర్శించే చలనచిత్ర సాంకేతికత ప్రదర్శనను కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఈ రోజు (నవంబర్ 21, 2022న) ప్రారంభించారు. ఇఫ్ఫిలో ఈ తరహా ప్రదర్శన ఇదే తొలిసారి. ప్రదర్శన ప్రారంభోత్సవం తర్వాత, వివిధ స్టాల్స్, అత్యాధునిక పరికరాలు, సాంకేతికతలను మంత్రి పరిశీలించారు. ఆయా పరికరాలను ధరించి స్వయంగా అనుభూతి పొందారు.

ఇఫ్ఫిలో ఏర్పాటు చేసిన చలనచిత్ర సాంకేతికత ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

ఇఫ్ఫి-53లో ఏర్పాటు చేసిన చలనచిత్ర సాంకేతికత ప్రదర్శనలో చలనచిత్ర కళ/సినిమా, నిర్మాణ సౌందర్యానికి సంబంధించిన సాంకేతికత, వివిధ అంశాలను ప్రదర్శించారు. చలనచిత్ర కళ, నిర్మాణ సౌందర్యం, వివిధ అంశాలు కలిసి వీక్షకులకు గొప్ప అనుభవాన్ని మిగల్చడంలో సాంకేతికత ఎలా పని చేస్తుందన్న విషయాలను ఈ ప్రదర్శనకు హాజరైన చలనచిత్ర ఔత్సాహికులకు వివరించారు.

"సినీ నిర్మాణానికి సంబంధించిన అత్యుత్తమ సాంకేతికతను చిత్ర వేడుకల్లో భాగంగా చలనచిత్ర సాంకేతికత తొలి ప్రదర్శన తీసుకు వచ్చింది. కొత్తగా వచ్చిన సాంకేతికత గురించి తెలుసుకోవడానికి చలనచిత్ర విద్యార్థులు, నిపుణులకు ఇది సువర్ణ అవకాశం" అని ఎఫ్‌టీఐఐ డైరెక్టర్ సందీప్ షా హారే చెప్పారు.

ఈ ప్రదర్శన ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ మైదానం కళ అకాడమిని ఆనుకుని ఉంది. నవంబర్ 21-27, 2022 తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు తెరిచి ఉంచుతారు.

ప్రముఖ సినీ పరికరాల తయారీ సంస్థలైన సోనీ, కెనాన్, జీస్, రెడ్, లైకా, అల్టాస్, డీజో, అపుచర్ లైట్స్, హన్స సినీ ఎక్విప్‌మెంట్ ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. ప్రస్తుత సినిమాల నిర్మాణంలో నిపుణులు ఉపయోగిస్తున్న అత్యాధునిక పరికరాలను వారు ప్రదర్శిస్తున్నారు. కెమెరాలు, లెన్సలు, లైట్లు, గ్రిప్‌లు, కలర్ గ్రేడింగ్ సాఫ్ట్‌వేర్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, ఏఆర్, వీఆర్, ఆడియో మానిటర్లు, అకౌస్టిక్స్, రియల్ టైమ్ డబ్బింగ్, టాక్-బ్యాక్‌లు, ప్రిజర్వేషన్, రిస్టోరేషన్ మొదలైన వాటిని ప్రదర్శనలో ఉంచారు. 7000 చ.మీ. విస్తీర్ణంలో ఉన్న ప్రదర్శనశాలలో స్టాల్స్‌తో పాటు, చర్చలు, వివిధ కార్యక్రమాల కోసం ప్రత్యేక స్థలాలను కూడా కేటాయించారు.

# అన్నదాతలకు వ్యతిరేకంగా పని చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం

## - ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రైతు బంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. వ్యవసాయానికి రైతులను దూరం చేసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. పీఎం కిసాన్ లబ్దిదారులనుకేంద్రం క్రమక్రమంగా తగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019, ఫిబ్రవరిలో ఈ పథకాన్ని అమలు చేసినప్పుడు లబ్దిదారుల సంఖ్య పదకొండున్నర కోట్లుగా ఉండే. రాను రాను ఆ సంఖ్యను మూడున్నర కోట్లకు తగ్గించారు. లబ్దిదారుల సంఖ్య తగ్గించి రైతుల ఉసురు తీసుకుంటున్నారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పీఎం కిసాన్ లబ్దిదారులను ఛత్తీస్‌గఢ్‌లో 94 శాతం తగ్గించారు. అన్ని రాష్ట్రాల్లో దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ కరెంట్ మోటార్లకు మీటర్లు బిగించడంపై దేశ వ్యాప్తంగా పోరాటం మొదలైంది. యూపీలో ఎన్నికలప్పుడు ఒకటి చెప్పారు. ఇప్పుడు మరొకటి చేస్తున్నారు. అందుకే అక్కడి రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మహారాష్ట్రలో గత ఆరు నెలల్లో 1800 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మోదీకి లేఖలు రాసి మరీ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

# సుందరంగా ముస్తాబవుతున్న పార్కులు

- శరవేగంగా విస్తరిస్తున్న ఖమ్మం
- ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు సిద్ధమవుతున్న పార్కులు
- నాటి మురికి కూపాలు.. నేడు ఆటలు, ఆరోగ్యం, క్రీడలకు నిలయాలు
- గోళ్లపాడును సుందరికరించే పనిలో మంత్రి పువ్వాడ
- ప్రారంభానికి సిద్ధమైన పార్కులు

ఖమ్మం, నవంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం దినదినాభివృద్ధి చెందుతోంది. అభివృద్ధిలో మెరుపు వేగంతో దూసుకుపోతుంది. ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలో ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు పార్కులు, ఓపెన్ జిమ్ లు, వాకింగ్ ట్రాక్ లు, గ్రీనరి, పబ్లిక్ టాయిలెట్స్ ఇలా అన్ని వసతులతో అన్ని ప్రాంతాల్లో ప్రజల అభ్యర్థన మేరకు చకచకా చేస్తున్నారు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.. నగరంలోని 3టౌన్ ప్రాంతంలో మురికి కుపానికి నిలయం అయిన గోళ్ళపాడు ఛానల్ ను ఆధునీకరించదమే కాకండా దానిపై దాదాపు 13 కిలోమీటర్లు ఉన్న దానిపై ప్రజలు వినియోగించుకోవడానికి, ఆహ్లాదం పొందడానికి ఏర్పాట్లు చేశారు. త్రీ టౌన్ 29వ డివిజన్ ప్రకాష్ నగర్ లో గల గొల్లపాడు ఛానల్ పై నిర్మిస్తున్న పార్క్ పూర్తి చేసుకుంటున్నాయి. మొత్తం 5పర్కులు ఎర్పాటు చేయగా ఇప్పటికే రెండు పర్కులు ప్రారంభించగా, మరో మూడు పార్కులు ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయి. ఒకప్పుడు మురికి కూపానికి నిలయంగా ఉన్న గొళ్ళపాడు ఛానెల్ నేడు ప్రజలందరు ఇక్కడికి వచ్చి కేరింతలు కొడుతూ, చిన్న పెద్దా తేడా లేకుండా అహ్లాదంలో మునిగి తేలియాడుతారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆలోచన, వారి ముందు చూపుతో ఖమ్మం నగరం నేడు అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని,



ఒకప్పుడు దుర్భరమైన నివసాలుగా పిలిచే ఈ ప్రాంతంలో నేడు ఇక్కడ ఇళ్ళ స్థలాలు కొనుక్కోవడానికి, స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలు ఆశక్తి చూపిస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు.

# రానున్నది బడుగు బలహీన వర్గాల రాజ్యం

- 'ఆదర్శకరణం' నూతన మాసపత్రికను ఆవిష్కరణ
-బిజెపి సేనియర్ నేత ఈటెల రాజేందర్

హైదరాబాద్ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రానున్నది బడుగు బలహీన వర్గాల రాజ్యమేనని బిజెపి సేనియర్ నేత ఈటెల రాజేందర్ అన్నారు. చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో జరిగిన 'ఆదర్శకరణం' మాసపత్రిక ఆవిష్కరణ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి 'ఆదర్శకరణం' నూతన మాసపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బడుగు బనగిళ్ళ వర్గాల ప్రజల




చైతన్యవంతులవుతున్నారని భవిష్యత్తు బీసీలదే నన్నారు బవిష్యత్ లో వారికి పెద్ద పదవులు వారికి వస్తాయని సభకు తెలియజేశారు.

ముందుగా జ్యోతి ప్రకాశం చేసిన చేసి నూతన వత్రికలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బూర నర్సయ్య గౌడ్, గడ్డం రామన్ గౌడు, కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ బద్దం ధనుంజయ,చిక్క రామదాసు, బతుకమ్మ రాజు, శేఖర్, బైరి రామయ్య గౌడ్, ముద్దకోని రామన్, దీపిక, అనురాధ, తొలుపునూరి రమేష్ గౌడ్ ,యాదయ్య గౌడ్, మీాదయ్య గౌడ్, సైదులు, శ్రీనివాస్ గౌడ్, వంగ రాములు, మంజుల, శ్రీలతా, అనంతలక్ష్మి, ఈత ముళ్ళు ప్రసాదు, ఉడుత బాలకృష్ణ ఇతర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర భక్తి చానల్ బోర్డు అడ్వైజర్‌గా సింగర్ మంగ్లీ

అమరావతి నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );శ్రీ వెంకటేశ్వర భక్తి చానల్ బోర్డు అడ్వైజర్ గా సింగర్ మంగ్లీని నియమిస్తున్నట్లుగా నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వుల్ని జారీ చేయగా.. తాజాగా మంగ్లీ పదవీ బాధ్యతల్ని చేపట్టటం జరిగిపోయాయి.విభజన వేళలో వినిపించిన కీలక నినాదం.. నీళ్లు.. నిదులు... నియామకాల విషయంలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగిందని. దాన్ని సరిదిద్దుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్రాన్ని కేటాయించాలన్నది డిమాండ్. దాన్ని పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజలు.. ఒక విషయాన్ని క్లియర్ గా తేల్చేస్తున్నారు. విభజన తర్వాత నుంచి రాష్ట్రానికి చెందిన ఏ కీలక పదవిలోనూ ఏపీకి చెందిన వారే కాదు.. ఏపీ మూలాలు ఉన్న వారిని సైతం తీసుకోవటానికి ఏ మాత్రం ఇష్టపడటం లేదు.తెలంగాణలో రెండు రాష్ట్రాలకు చెందిన తెలుగు వారి విషయంలో విభజన రేఖ ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు.. తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికి ఒకరి తర్వాత ఒకరు చొప్పున కీలక పదవులు కట్టబెట్టటం దేనికి నిదర్శనం? అన్నది ప్రశ్నగా మారింది. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఇదంతా బాగానే ఉన్నా.. ఉమ్మడి రాష్ట్రంలో మాదిరి తెలంగాణ ప్రజలకు.. ప్రముఖులకు పెద్దపీట వేయటాన్ని ప్రశ్నిస్తున్నారు. మొన్నటికి మొన్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్ క్రిష్ణయ్యను ఏకంగా రాజ్యసభ సభ్యుడిగా చేయటం.. తనకు సలహాలు ఇవ్వటానికి నియమించుకున్న సలహాదారుల్లో పలువురు తెలంగాణ ప్రాంతానికి చెందిన వారై ఉండటం దేనికి నిదర్శనం? అని ప్రశ్నిస్తున్నారు.ఏపీ మూలాలు ఉన్నప్పటికీ.. హైదరాబాద్ లోనే స్థిరపడి.. ఎప్పుడో పండక్కి తప్ప ఏపీ గురించి.. ఏపీ బాగు గురించి మాట్లాడని పలువురికి ఇప్పటికే పదవులు కట్టబెట్టిన సీఎం జగన్.. ఈసారి ఫక్తు తెలంగాణ ప్రాంతానికిచెందిన సింగర్ ను కీలక పదవిని అప్పజెప్పిన వైనం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.మంగ్లీ విషయానికి వస్తే.. ఆమె అసలు పేరు సత్యవతీ. బోనాల పాటలతో ఫేమస్ అయిన మంగ్లీ తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు. తాజా పదవి కారణంగా ఆమెకు నెలకు రూ.లక్ష వరకు జీతంతో పాటు మరిన్ని వసతులు ఇస్తారు. రెండేళ్ల పాటు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. ఇదంతా చూసిన వారు జగన్ ను ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టాల్సింది మాత్రం ఆంధ్రోళ్లు.కానీ.. అదే జగన్ మాత్రం తాను అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికి ఏపీ పాలనలో భాగస్వాముల్నిచేయటంలో అర్థమేముందన్న మాట వినిపిస్తోంది. అంతేకాదు.. విలువైన ట్యాక్స్ పేయర్ల డబ్బును వేరే రాష్ట్రానికి చెందిన వారికి కట్టబెట్టటం ద్వారా ఆంధ్రోళ్లకు నష్టం జరుగుతుందన్న మాట తాజా ఎపిసోడ్ లో ఎక్కువగా వినిపిస్తోంది. ఊరికే ఏ పని చేయని జగన్.. ఇలా ఒకరు తర్వాత ఒకరు చొప్పున ఏపీకి తెలంగాణ ప్రాంతానికి చెందిన వారిని ఎందుకు నియమిస్తున్నట్లు? అన్నది అసలు ప్రశ్న.

# త్వరలో జనసేన తీర్థం పుచ్చుకోనున్న గురాన అయ్యలు

## - మంత్రి బొత్స సత్యనారాయణ కీలక అనుచరుడి సంచలన ప్రకటన

అమరావతి నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఏపీలో కీలక మంత్రి బొత్స సత్యనారాయణ కీలక అనుచరుడిగా పేరున్న విజయనగరం జిల్లా వైసీపీ నాయకుడు ప్రముఖ వ్యాపార వేత్త గురాన అయ్యలు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే జనసేన తీర్థం పుచ్చుకుంటున్నట్టు వెల్లడించారు.కొన్నాళ్లుగా బొత్సకు దూరంగా ఉంటున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆయన తాజాగా ఏపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తాను త్వరలోనే జనసేన తీర్థం పుచ్చు కుంటున్నట్టు వెల్లడించారు.జనసేనాని పవన్ కల్యాణ్‌తో కలసి ప్రయాణించేందుకు నిర్ణయం తీసుకున్నానని గురాన అయ్యలు తెలిపారు. ఈ నెల19న హైదరాబాద్ పవన్ను మర్యాదపూర్వకంగా కలిశానని వెల్లడించారు.సుపరిపాలన అందించే ఆయన నాయకత్వాన్ని అందరూ బలపరిచే సమయం ఆసన్నమైంద న్నారు. త్వరలోనే మంచి ముహూర్తం చూసి ఆ పార్టీలో చేరుతానని గురాన అయ్యలు తెలిపారు. తాను స్వతహాగా మెగా ఫ్యామిలీకి అభిమానినని గతంలో ప్రజారాజ్యం పార్టీలో పని చేసినట్లు తెలిపారు.ఏపీలో అన్యాయ



మైన స్వార్థపూరిత రాజకీయ పాలనావ్యవస్థను తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. జనసేన సిద్ధాంతాలు పవన్ కల్యాణ్ పోరాట స్ఫూర్తి అందరికీ సమన్యాయం మంచి చేయాలనుకునే పవన్ నాయకత్వం నచ్చిందని తెలిపారు.పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని అందరూ బలపరిచే సమయం ఆసన్నమైందని అన్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో పని చేసినవారు వివిధ పార్టీల్లో కష్టపడినా గుర్తింపు లేనివారు జనసేన పార్టీలో చేరి మద్దతు ఇవ్వాలని కోరారు.

# వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారు

కరీంనగర్, నవంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అర్చకులు ముహూర్తం ఖరారు చేశారు. జనవరి 27 నుండి ఫిబ్రవరి 1 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుపనున్నట్లు మంత్రి గంగుల కమలాకర్ అధికారికంగా ప్రకటించారు. ఫిబ్రవరి 2న శోభయాత్ర, 24 నుండి మూడు రోజుల పాటు అధ్యాయం ఉత్సవాల జరగనున్నాయి తెలిపారు. పలు రకాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కన్నుల పండుగగా బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఓయు, విద్యానగర్ రోడ్‌లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి



హైదరాబాద్ నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );శివసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్ నేతృత్వం లో పార్టీ ప్రతినిదుల బృందం నల్లకుంట ట్రాఫిక్ సి ఐ రామకృష్ణ, ఓ.యు పిఎస్ ఎస్ఐ లక్ష్మినారాయణ లను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ కు సంబంధించి వినతి పత్రం సమర్పించారు. రోడ్ల పైన ఇల్లీగల్ పార్కింగ్ పెట్టడం మరియు ముఖ్యంగా ఈ పాత వాహనాలను రోడ్ల పక్కన పెట్టారు మరియు బస్తీలలో ఎమర్జెన్సీ వాహనాలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది దయచేసి పాత వాహనాలను వెంటనే అక్కడి నుంచి తొలగించి ఎమర్జెన్సీ వాహనాలను సజావుగా వెళ్లేటట్టు చూడండి కార్లు కొంటున్నారు పార్కింగ్ ఉండట్లేదు వాహనాలను రోడ్లపై పెట్టి ప్రజలకు ఇబ్బంది గురి చేస్తున్నారని పేర్కొన్నారు.. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి వినాయకుని ప్రతిమను బహుకరించారు.

# డామన్‌లో ప్రపంచ మత్స్య దినోత్సవం (వరల్డ్ ఫిషరీస్ డే) జరుపుకున్న మత్స్య శాఖ

ప్రపంచ ఫిషరీస్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ జితేంద్ర నాథ్ స్వైన్ "సాగర్ పరిక్రమ" గీతం గుజరాతీ అనువాదాన్ని ఆవిష్క రించారు. సిఫ్ నెట్, ఎన్ ఎఫ్ డి బి, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిషరీస్ వెలువరించిన ఐదు పుస్తకాలను విడుదల చేశారు, హ్యాండ్ బుక్ ఆన్ ఫిషరీస్ స్టాటిస్టిక్ -2022, సూపర్ సక్సెస్ స్టోరీస్ (ఇంగ్లిష్ ,హిందీ), ఫిషింగ్ నౌక లో కమ్యూనికేషన్ అండ్ నావిగేషన్ ఎక్విప్ మెంట్ , బోటు ఇంజిన్ లోపాలను సరిదిద్దడం , మెయింటెనెన్స్, మోనోఫిలమెంట్ లాంగ్ లైన్ ఫిషింగ్ పై కెపాసిటీ బిల్డింగ్ , ట్యూనా ఆన్ బోర్డ్ ల నిర్వహణ, సముద్రపు పాచిపై పోస్టర్ లను హ్యాండిల్ చేయడం, వ్యర్థాల నుంచి సంపద, ఇంగ్లిష్, హిందీ గుజరాతీ భాషల్లో వాల్యూ ఎడిషన్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్ర, జిల్లా, క్వాజి ప్రభుత్వం, సహకార సంఘం/ ఎఫ్ ఎఫ్ పి ఓ, రైతు, హేచరీ యజమాని, ఎంటర్ప్రైజెస్, వ్యక్తిగత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఇన్ఫ్యూజన్ వంటి తొమ్మిది కేటగిరీల కింద 28 మంది విజేతలకు రూ.1 నుంచి రూ.10 లక్షల వరకు నగదు పురస్కారాలు, మొమెంటో, సర్టిఫికేట్, ప్రశంసా పత్రాలను మత్స్య శాఖ ప్రదానం చేసింది. ప్రభుత్వ పాక్షిక ప్రభుత్వ రంగానికి తొమ్మిది అవార్డులు మరియు ప్రైవేట్ రైతు/సమాజం/సంస్థలకు 19 అవార్డులను ప్రదానం చేశారు, ఇందులో అవార్డు గ్రహీతలు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వ , క్వాజీ ప్రభుత్వ రంగానికి తొమ్మిది అవార్డులు , ప్రైవేట్ రైతు/ సమాజం/సంస్థలకు 19 అవార్డులను ప్రదానం చేశారు, ఇందులో అవార్డు గ్రహీతలు తమ అనుభవాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా, ఐ అధిక ఇంటెన్సివ్ ఆక్వాకల్చర్ సిస్టమ్, ఓపెన్ సీ కేజ్ కల్చర్ కొత్త టెక్నాలజీ ఇన్ఫ్యూషన్‌లు , సమస్యలపై సి ఎ ఆర్ - సి ఎం ఎఫ్ ఆర్ ఐ శాస్త్రవేత్త ప్రసంగంతో సాంకేతిక సెషన్‌లు జరిగాయి. అధిక ఇంటెన్సివ్ ఆక్వాకల్చర్ వ్యవస్థ, ఐసిఏఆర్- సిఎమ్ఎఫ్ఆర్ఐ ద్వారా ఓపెన్ సీ కేజ్ కల్చర్ , ఎంపిఇడిఏ ద్వారా రొయ్యల సంస్కృతి స్థితి , ఎగుమతి , దేశీయ మార్కెట్ అవకాశాలు , ఇన్వెస్ట్ ఇండియా ద్వారా "భారతదేశంలో చేపల రంగంలో పెట్టుబడి అవకాశాలు " పై ప్యానెల్ చర్చ జరిగింది. టెక్నాలజీ బదిలీ కోసం, వివిధ సంస్థలు / ప్రభుత్వ సంస్థలు / ప్రైవేట్ రంగం 20 ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. ఆన్లైన్ టెలికాస్ట్ వ్యూతో పాటు సుమారు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత

ప్రభుత్వ ఫిషరీస్ డిపార్ట్ మెంట్, ఎన్ఎఫ్ డి బి, స్టేట్/యుటి ఫిషరీస్ డిపార్ట్ మెంట్ అధికారులు, సైంటిస్ట్, కో-ఆపరేటివ్ సొసైటీలు, రైతులు, జాలర్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టేక్ హోల్డర్ లు, విద్యావేత్తలు, పరిశోధకులు, వివిధకేటగిరీల కు చెందిన అవార్డు గ్రహీతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మత్స్యశాఖ కార్యదర్శి శ్రీ జితేంద్ర నాథ్ స్వైన్ తన ప్రసంగంలో భారత ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను, మత్స్య రంగంలో చేసిన భారీ పెట్టుబడులను ప్రస్తావించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మేతవ్యయాన్ని తగ్గించడానికి చౌక చేపల మేత కు ప్రత్యామ్నాయాలను అన్వేషించాలని, నదీతీర వ్యవస్థలో పంజరాల సంస్కృతి, చేపల ఉత్పత్తిని పెంపొందించడానికి సృజనాత్మక సాంకేతిక పరిజ్ఞానాలను అన్వేషించాలని ఆయన రైతు/మత్స్యకారులను కోరారు. ఫిషింగ్ బ్యాన్ పీరియడ్ ను మెయింటైన్ చేయడం ,ఎల్ పిజి, ఎలక్ట్రానిక్ వేలం సిస్టమ్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను ఉపయోగించుకునే సదుపాయాన్ని అందించే పథకాలను అమలు చేయడం ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు.

చేపల నిల్వ సుస్థిరతను నిర్ధారించడానికి ఆక్వాకల్చర్ చేప జాతుల వైవిధ్యత, కృత్రిమ దిబ్బల అభివృద్ధి, సముద్ర గడ్డిబీడు మొదలైనవాటి ఆవశ్యకత గురించి ఆయన ప్రస్తావించారు. నాణ్యమైన ఘనీభవించిన చేపలు/రొయ్యల వినియోగాన్ని ప్రోత్సహించడానికి కోల్డ్ చైన్, ఫిష్ మార్కెట్ల అభివృద్ధి ప్రాముఖ్యతను ఆయన సూచించారు.

డామన్ లోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో ప్రపంచ మత్స్య దినోత్సవం - 2022ను విజయవంతంగా నిర్వహించినందుకు మత్స్యశాఖ, ఎన్ ఎఫ్ డిబి బృందాన్ని ఆయన అభినందించారు. ఎన్ ఎఫ్ డిబి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ నరసింహమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సాగర్ మెహ్రా తన ముఖ్యోపన్యాసంలో పిఎమ్ ఎమ్ ఎస్ వై, ఎఫ్ ఐడిఎఫ్, కెసిసి, రైతు బీమా వంటి వివిధ అందుబాటులో ఉన్న పథకాల కింద చేపల పెంపకం , ఆక్వాకల్చర్ అభివృద్ధి అవకాశాలను వివరించారు. ఆక్వాకల్చర్ కోసం విత్తన అంతరాన్ని పూరించడానికి చేపల విత్తన ఉత్పత్తిని చేపట్టడానికి ప్రైవేట్ సంస్థలు/ సమూహాలు ముందుకు రావాలని ఆయన కోరారు. చేపల పెంపకం అభివృద్ధి కోసం అవకాశ జిల్లాలను గుర్తించడం , కోల్డ్ స్టోరేజీ, ఫిషింగ్ హార్బర్, ల్యాండింగ్ సెంటర్ మొదలైన వాటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన నొక్కిచెప్పారు.

1997లో న్యూఢిల్లీలో జరిగిన 'వరల్డ్ ఫోరం ఆఫ్ ఫిష్ హార్వెస్టర్స్ అండ్ ఫిష్ వర్కర్స్' మీట్ ను పురస్కరించుకుని ప్రపంచ ఫిషరీస్ డేను జరుపుకున్న నేపథ్యం గురించి ఎన్ ఎఫ్ డిబి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సి సువర్ణ వివరించారు. భారతదేశంలో చేపల పెంపకం స్థిరమైన నిల్వలను నిర్ధారించడానికి ఆరోగ్యకరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల కీలకమైన ప్రాముఖ్యతను ఆమె వివరించారు. స్వచ్ సాగర్ సురక్షిత్ సాగర్, తీరప్రాంత జలాల్లో సాగర్ పరిక్రమ, స్వచ్ భారత్ , ఆజాదీ కా అమృత్ మొహత్సవ్ కింద వివిధ అవుట్ రీచ్ కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని ధృవీకరించడం ద్వారా చేపల పెంపకం కోసం ఎన్ ఎఫ్ డిబి చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి ఆమె వివరించారు.

వివిధ రంగాల కింద అత్యుత్తమ పనితీరు కనబరిచిన వారిని గుర్తించి నామినేట్ చేయడంలో రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంతాల మత్స్యశాఖ , ప్రైవేట్ సంస్థల నుంచి లభించిన అద్భుతమైన ప్రతిస్పందనను సిఈ, ఎన్ ఎఫ్ డిబి కూడా ప్రశంసించింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ మత్స్య శాఖ కార్యదర్శి శ్రీ జతీంద్ర నాథ్ స్వైన్ హాజరయ్యారు. శ్రీ ఎల్. శంకర్, జాయింట్ కమీషనర్ (ఫిషరీస్), భారత ప్రభుత్వము, స్వాగతం పలికారు. తరువాత ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎమ్ఎమ్ఎస్ వై) , గత రెండు సంవత్సరాలుగా దాని విజయాలపై ఒక చిన్న సంగ్రహావలోకన వీడియో ప్రదర్శించారు. శ్రీ సౌరభ్ మిశ్రా, ఐఎఎస్, కార్యదర్శి (ఫిషరీస్), యుటి అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ దాద్రా అండ్ నగర్ హవేలీ , డామన్ అండ్ డయ్యూ యుటిలో చేపట్టిన వివిధ రకాల చేపల పెంపకం కార్యకలాపాల గురించి, ముఖ్యంగా పాకిస్తాన్ మెరైన్ సెక్యూరిటీ ఏజెన్సీ (పిఎమ్ఎస్ఎ) ద్వారా స్వాధీనం చేసుకున్న ప్రకృతి వైపరీత్యాలు/ ప్రమాదాలు/ స్వాధీనం చేసుకున్న మత్స్యకారులకు అందించే ఆర్థిక సహాయం , పి ఎమ్ ఎమ్ ఎస్ వై కింద పడవలు/ రవాణా వాహనాల కొనుగోలుపై చర్చించారు.

# అభివృద్ధిలో అగ్రగామి తెలంగాణ

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నది మన గౌరవ ముఖ్యమంత్రి **శ్రీ కె.చంద్రశేఖర్ రావు** గారి ప్రభుత్వం అన్ని రంగాల సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తుంది దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది.



## తెలంగాణలో రైతే రాజు



### 24 X 7 ఉచిత విద్యుత్తు

- దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రంగాలకు 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నది. వ్యవసాయానికి ఉచితంగా అందిస్తున్నది.
- 2014లో రాష్ట్ర స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా, నేడు 17,234 మెగావాట్లకు పెరిగింది.





### రైతు బంధు - రైతు బీమా

- ప్రతి రైతుకూ ఎకరానికి ఏటా రూ.10 వేల చొప్పున పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.
- ఇప్పటివరకు 63 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా రూ. 57,881 కోట్లు జమ చేసింది.
- ప్రతీ రైతుకు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తూ, ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తున్న ఒకే ఒక రాష్ట్రం.
- 88,963 కుటుంబాలకు, రూ. 4448.15 కోట్లకు పైగా బీమా మొత్తాన్ని అందించింది.
- రైతు సంక్షేమంలో భాగంగా 2601 రైతు వేదికల నిర్మాణం పూర్తయింది.



### వ్యవసాయ రుణాలు మాఫీ

- 41.46 లక్షల మంది రైతులకు చెందిన 22 వేల కోట్ల రుణాలు మాఫీ చేసింది



### అన్నపూర్ణగా తెలంగాణ

- 2 కోట్ల 49 లక్షల టన్నుల వరిధాన్యం ఉత్పత్తితో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది,
- నేడు వరి ఉత్పత్తి లో పంజాబ్ రాష్ట్రంతో తెలంగాణ పోటీపడుతున్నది.
- దేశంలోనే అత్యధికంగా ఏడు వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం.
- రాష్ట్ర వ్యాప్తంగా 2601 క్లస్టర్లలో రైతు వేదికలను నిర్మించి, క్లస్టర్‌కు ఒక ఎ.ఇ.ఓ. ను నియమించింది.
- వ్యవసాయ ట్రాక్టర్లకు, ట్రాలీలకు రవాణా పన్ను రద్దు చేసిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ.





### సాగు నీరు పుష్కలం - తెలంగాణ సస్యశ్యామలం

- నీటిపారుదల రంగంలో వచ్చిన అద్భుతమైన అభివృద్ధితో మన తెలంగాణ కోటి ఎకరాల మాగాణంగా అవతరించింది. ప్రాజెక్టుల ద్వారా నీరు సరఫరా చేస్తూ సాగునీటి పన్ను విధించని ఏకైక రాష్ట్రం.
- తెలంగాణ ప్రభుత్వం కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, భీమా, ఎల్లంపల్లి, మిడ్ మానేరు, దేవాదుల తదితర పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసింది.
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, డిండి, గట్టు ఎత్తిపోతల, చనాకా-కొరాట తదితర ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- ప్రపంచంలోకెల్లా అతి పెద్దదైన కాళేశ్వరం బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం రికార్డు సమయంలో నిర్మించింది.
- మిషన్ కాకతీయతో 46,531 చెరువులు పునరుద్ధరించబడ్డాయి. 15 లక్షల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. తద్వారా భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగింది.
- రాష్ట్ర వ్యాప్తంగా నదులు, వాగులు, వంకల పునరుజ్జీవం కోసం రూ.3,825 కోట్లతో 1200 చెక్ డ్యాంల నిర్మాణం జరుగుతున్నది.



## మన పల్లె, పట్టణ ప్రగతి ప్రశంసించెను జగతి

ఏ రాష్ట్రంలో జరగని విధంగా గ్రామీణ, పట్టణాభివృద్ధి తెలంగాణలో జరిగింది. ప్రభుత్వం పల్లెలలో, పట్టణాలలో మౌలిక వసతుల కల్పన కోసం పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి కార్యక్రమం అమలు చేస్తున్నది నూతన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలను పటిష్టంగా రూపొందించి, అమలు చేస్తున్నది.

- గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి నెలా రూ. 256 కోట్ల 66 లక్షల నిధులు నేరుగా గ్రామీణ స్థానిక సంస్థలకు విడుదల చేస్తున్నది.
- ప్రతీ పల్లెలో ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది.
- మున్సిపాలిటీల బడ్జెట్లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కేటాయిస్తున్నారు.
- అన్ని పట్టణాలలో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్లను నిర్మిస్తున్నది.
- టిఎస్-బిపాస్ తో ఇండ్ల నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరమైంది.
- ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ అందించడంతో పాటు డంప్ యార్డు, వైకుంఠధామం ఏర్పాటు చేసిన ఒకే ఒక రాష్ట్రం.
- స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులలో రాష్ట్ర మున్సిపాలిటీలకు 12 అవార్డులు లభించాయి
- సన్సద్ ఆదర్శ గ్రామయోజన మొదటి 20 ర్యాంకుల్లో 19 ర్యాంకులు తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయి.




### అభివృద్ధిలో గ్రేట్ - గ్రేటర్ హైదరాబాద్

- ప్రభుత్వం ఎస్.ఆర్.డి.పి పథకం కింద 27 నిర్మాణాలను 2,500 కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తి చేసింది. వీటిలో 15 ఫ్లైఓవర్లు, 5 అండర్ పాస్‌లు, 6 ఆర్వోబీ/ఆర్‌యూబీ, ఒక దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ఉన్నాయి. మరో 20 పనులు పురోగతిలో ఉన్నాయి .
- ఔటర్ రింగ్ రోడ్ కు సులభంగా చేరేందుకు 39 లింకు రోడ్ల నిర్మాణం చేపట్టగా, వీటిలో 22 రోడ్లను పూర్తి చేసింది.
- నగర భవిష్యత్తు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూ.1,450 కోట్ల వ్యయంతో సుంకిశాల వద్ద ఇన్ టేక్ వెల్ నిర్మిస్తున్నది.

### పటిష్టంగా శాంతి భద్రతలు

- సురక్షిత నగరంగా హైదరాబాద్ పేరు పొందడంతో, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానమైంది.
- తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఆధునీకరించి అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని సమకూర్చింది.
- పోలీసు స్టేషన్ల నిర్వహణకు నెలనెలా నిధులందిస్తున్నది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసు కమాండ్ కంట్రోల్ నిర్మించింది.

























జారీ చేసినవారు : కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.